ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -196 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 25 అక్టోబర్ 2025







## రాష్ట్రపతి, ప్రధాని.. తీవ్ర దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకి 2 లక్షల సాయం

### క్షతగాత్రులకు50 వేల తక్షణ సాయం

కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్రపతి అన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నాను.. గాయపడిన వారు త్వరగా కోలుకోవా లని ఆ దేవుడిని ఆకాంక్షించారు

.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటిం చారు. క్షతగాత్రులకు ?50 వేల తక్షణ సాయం అందజేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.



# విషాద అగ్ని ప్రళయం

## 19 నిండు ప్రాణాలు బుగ్గి

## కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు..ఆస్పత్రిలో చికిత్స
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ
- మృతుల కుటుంబాలకు 5లక్షలు..
- క్షతగాత్రులు 2లక్షల పరిహారం
- డిఎన్ఏ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత
- డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత




కర్నూలు,అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):

మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది.

2లో.

# భూ కేటాయింపులలో కొత్త పాలసీ

- రెవెన్యూశాఖలో భూ సంస్కరణలపై మంత్రుల కమిటీ చర్చ
- సర్వీస్ ఇనామ్ భూములపై విధానాల రూపకల్పన
- అందరికీ ఇళ్లు నిర్మించే అంశపై చర్చలు
- వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, పార్థసారథి

అమరావతి,అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):

అందరికీ ఇళ్లు, రెవెన్యూశాఖలో భూ సంస్కరణలపై మంత్రుల కమిటీ చర్చించింది. సర్వీస్ ఇనాం పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన దృష్ట్యా.. భూ కేటాయింపుల విషయంలో కొత్త పాలసీపై చర్చించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు, హౌసింగ్‌పై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం సమావేశమైంది. మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి, ఫరూక్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, ఆనం వర్చువల్‌గా హాజరయ్యారు. సమావేశం



అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ల కేటాయింపులపై జీవోఎంలో చర్చించినట్లు చెప్పారు. సర్వీస్ ఇనామ్ భూములపై విధానం రూపొందించాలని నిర్ణయించినట్లు మంత్రి అనగాని తెలిపారు. దీనిపై అధ్యయనం చేసేందుకు దేవాదాయశాఖ అధికారులు, తహసీల్దార్లతో కమిటీ వేశామని, 45 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు.

మిగతా 2లో...

# నెంబర్ వన్‌గా తెలుగుజాతి

## తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):

తెలుగుజాతికి తిరుగులేదని.. ప్రపంచంలో నెంబర్ వన్‌గా తయారవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దుబాయ్ లీమెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తెలుగు వాళ్లు ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచమంతా రాణిస్తున్నారని గుర్తు చేశారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారని వ్యాఖ్యానిం చారు. గల్ఫ్ దేశాల నుంచి తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఒమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంమిగతా 2లో...



# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి

సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు
బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ



2లో.

# అడవులు జాతి సంపద...
# ప్రతి అంగుళం అమూల్యం

### అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారిని ఉపేక్షించం
### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ

అమరావతి,అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):

అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అలాగే అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.మిగతా 2లో...




# విషాద అగ్ని ప్రళయం



**కర్నూలు,అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
మాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.
ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు
బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## మొత్తం కుటుంబం సజీవదహనం



నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు సహా సజీవ దహనమయ్యారు. ఉపాధి నిమిత్తం బెంగళూరులో స్థిరపడిన రమేష్ కుటుంబం, హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం బలి తీసుకుంది. కుటుంబం మొత్తం మృత్యువాత పడటంతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## స్థానికులు మానవత్వం

ఈ ప్రమాదంలో కొందరు స్థానికులు మానవత్వం చాటుకున్నారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆరుగురు క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా, పుట్టపర్తి నుంచి వస్తున్న హైమరెడ్డి అనే మహిళ బస్సులో మంటలు రావడాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.



## క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ



బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్
ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.





## బాధితులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

**ఏపీ, కర్ణాటక మంత్రులతో త్వరలో సమావేశం**

**బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

కర్నూలు వద్ద జరిగిన కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ దుర్ఘటనలో మరణించిన తెలంగాణ వాసుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలూ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయక చర్యలను ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో త్వరలోనే ఒక సమావేశం నిర్వహించనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలు, వేగ నియంత్రణపై కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. బస్సుల ఓవర్ స్పీడ్‌ను అరికట్టేందుకు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ కూడా ప్రమాదాలకు ఒక కారణంగా నిలుస్తోందని, దానిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

# భూ కేటాయింపులలో కొత్త పాలసీ

(మొదటి పేజీ తరువాయి)
ఫ్రీహోల్డ్ భూముల విధానాలు సరళీకరించాలని నిర్ణయించాం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. వివిధ కంపెనీలకు భూముల కేటాయింపు విధానంపై చర్చించాం. వక్ఫ్ భూముల సంబంధిత సమస్యల పరిష్కారంపై చర్చించామని అన్నారు. 2014లో కేంద్రం 7 లక్షల టిడ్కో ఇళ్లు ఇచ్చిందని మంత్రి నారాయణ తెలిపారు. కేంద్రం ఇచ్చిన వాటిలో 5 లక్షల ఇళ్లు గ్రౌండ్ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 2.61 లక్షల టిడ్కో ఇళ్లు ప్రకటించినా పూర్తి చేయలేదని, వచ్చే జూన్ నాటికి అన్ని టిడ్కో ఇళ్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన వాటిలో వినియోగంలో లేని లేఅవుట్లు రద్దు చేస్తామన్నారు. 'గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు, సెంటున్నర స్థలాలు రద్దు చేస్తున్నాం. వాటికి బదులుగా 2, 3 సెంట్లు ఇవ్వాలని నిర్ణయించాం. ఇళ్లు కట్టుకోనివారు కోరితే.. స్థలం పెంచి ఇచ్చేందుకు యోచిస్తున్నాం అని పార్థసారథి తెలిపారు.గత జగన్ ప్రభుత్వం పేదలకి సెంటు భూమి ఇచ్చిందని.. కానీ అవి నివాస యోగ్యానికి పనికి రానివని మంత్రి పార్థ సారథి ÷ర్ అయ్యారు. లే అవుట్లు ప్రారంభం కాని చోట వాటిని రద్దు చేసి 2, 3 సెంట్లని తమ ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఇంకా నిర్మాణం పూర్తి చేసుకోని చోట ఉన్నవారికి 2,3 సెంట్లు కేటాయించాలని నిర్ణయించామని వివరించారు. ఈ ప్రక్రియని మరోసారి ముందుకు తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే విషయంపై కూడా చర్చించామని అన్నారు. ఈ విషయంలో నెలకొన్న సమస్యలని అధిగమించి ముందుకెళ్తామని మంత్రి పార్థ సారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. జగన్ మోహన్ రెడ్డి ఏపీ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని సూచించారు. బాలకృష్ణ గురించి అభ్యతరకరంగా జగన్ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు మంత్రి కొలుసు పార్థసారథి.
విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ..డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు. జగన్ హయాంలో ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని నిలదీశారు.

# నెంబర్ వన్‌గా తెలుగుజాతి

(మొదటి పేజీ తరువాయి)
ద్రబాబు మాట్లాడారు. 30 ఏళ్ల ముందు ఐటీని ప్రోత్సహించానని.. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయని తెలిపారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందని తెలిపారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే.. ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామని వెల్లడించారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామని సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న సీఎం ..15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అడవులు జాతి సంపద... ప్రతి అంగుళం అమూల్యం

(మొదటి పేజీ తరువాయి)
శుక్రవారం కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశర చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి

**సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు**

**బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ**

అమరావతి,,**అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
శనివారం 25 అక్టోబర్ 2025

## బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)** కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ఈరోజు తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు కర్నూలు ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి పరిశీలించారు. ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయకల్లు ఫ్లైఓవర్ సమీపంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఓ బైక్‌ను ఢీకొనడంతో ఇంధనం లీకై ప్రమాదం జరిగింది. ఆ బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న ఎస్వీ మోహన్ రెడ్డి గారు పరిస్థితిని పరిశీలించి, అనంతరం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలి. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు యాదవ్, శీను, అంజి, భాష తదితరులు పాల్గొన్నారు.

## బస్సు దుర్ఘటనపై కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీ నరసింహ యాదవ్ దిగ్భ్రాంతి

**సజీవ దహనం ఘటన దురదృష్టకరం - లక్ష్మీ నరసింహ యాదవ్**

**ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)**కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు దగ్ధమై, ప్రయాణికులు సజీవ దహనమవడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ ఏఐసిసి సభ్యులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఆయన, ప్రమాదం నుండి బయటపడిన ప్రయాణికులకు తక్షణ వైద్య చికిత్సలు అందించాలని జిల్లా అధికారులను కోరారు. ఈ సందర్భంగా బస్సు ఘటనా స్థలానికి చేరుకున్న రవాణా శాఖ మంత్రి మల్లంపల్లి రాంప్రసాద్ రెడ్డికి యాదవ్ వినతి పత్రం అందజేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, అలాగే చికిత్స పొందుతున్న గాయపడిన వారికి 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలని ఆయన మంత్రిని కోరారు.

## జూపాడు బంగ్లా ఆప్టా అధ్యక్షుడిగా అమర్

### చిన్న బాబు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)**నంద్యాల జిల్లా ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) యొక్క జూపాడు బంగ్లా మండల శాఖ ఎన్నికలు నేడు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ఆప్టా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ మరియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ తేజేశ్వర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తరిగోపులో పని చేస్తున్న అమర్ మండల అధ్యక్షుడిగా, తాటిపాడు ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న చిన్న బాబు మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ మరియు ఆప్టా ప్రధాన కార్యదర్శి సేవా లాల్ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, "ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘం. ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన కలిగిన నాయకుల నాయకత్వంలో సంఘం ముందుకు వెళ్తుంది. కొత్త ఉపాధ్యాయులను మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆప్టా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా నాయకులు రమేష్, శేషన్న, శివ మరియు జూపాడు బంగ్లా టీచర్స్ పాల్గొన్నారు.

### పల్లెల అభివృద్ధికి మైలురాయి గ్రామ రోడ్లను

## రహదారులకు అనుసంధానం చేస్తాం

### -ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)**
ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (పి.ఎం.జి.ఎస్.వై) కింద కర్నూలు పార్లమెంట్ పరిధిలోని గ్రామాల రోడ్లను ప్రధాన రహదారులకు అనుసంధానించడానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు కీలక ప్రతిపాదనలు సమర్పించారు. మొదటి దశలో, ఆస్పరి మండలంలోని ఏ.జి. రోడ్ నుంచి శంకరబండ, చిప్పగిరి మండలంలోని నెమకల్ నుంచి సంగాల, హొళగుంద మండలంలోని హొళగుంద మార్లమడికి నుంచి నగరకన్వి వరకు మొత్తం 4.22 కిలోమీటర్లకు, రూ.3.37 కోట్లతో రహదారుల అనుసంధానం చేపట్టనున్నారు. నగరంలోని తన కార్యాలయంలో ఎంపీ నాగరాజు పంచాయతీ రాజ్ శాఖ ఎస్.ఈ వేణుగోపాల్‌తో పి.ఎం.జి.ఎస్.వై పథకం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రహదారులకు అనుసంధానం లేని గ్రామీణ రోడ్లను గుర్తించి నివేదిక అందించాలని ఎస్.ఈ ని సూచించారు. ఎంపీ నాగరాజు తెలిపారు, గ్రామీణ రోడ్లను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తే పల్లె ప్రజలకు ఉపాధి, విద్య మరియు ఇతర ముఖ్య సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ శాఖ ఈ.ఈ కరెన్న, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# కర్నూలు సమీపంలో బస్సు ప్రమాదం - సిపిఐ తీవ్ర దిగ్భ్రాంతి




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)**
కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన బస్సు ప్రమాదం దారుణంగా 20 మంది మృతి చెందడం సిపిఐ జిల్లా నాయకత్వాన్ని తీవ్ర దిగ్భ్రాంతిలోకి నెట్టింది.
సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, సహాయ కార్యదర్శులు ఎస్. మునెప్ప, ఎన్. లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. జగన్నాథం, నగర సహాయ కార్యదర్శులు సి. మహేష్, డి. శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.
హైదరాబాదు%–%బెంగళూరు మార్గంలో కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది మరియు బస్సు ఢీ కొట్టిన మోటార్‌సైకిల్ రైడర్ (మొత్తం 20 మంది) మరణించిన ఈ ఘటనలో డ్రైవర్ నిర్లక్ష్యం మరియు రవాణా అధికారుల తారసపడని బాధ్యత ప్రధాన కారణంగా ఉందని సిపిఐ నేతలు తెలిపారు. సిపిఐ అధికారులు వివరణలో పేర్కొన్నారు: బస్సు రిజిస్ట్రేషన్ ఒరిస్సా రాష్ట్రంలో చేసుకుని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో చలిస్తోందని, బస్సులో స్లీపర్ సీట్లు ఏర్పాటుకు అనుమతి లేకపోయినప్పటికీ సౌకర్యంగా ఏర్పాటు చేసినట్టు, రవాణా అధికారులు తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం కారణంగా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం అవాంఛనీయంగా మారిందని. సిపిఐ పార్టీ నేతలు మళ్లీ విన్నపం చేశారు ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, ప్రమాదంలో మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ?1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి, దెబ్బతిన్నవారికి ?5 లక్షలు అందించాలన్నారు. సిపిఐ నేతలు ప్రతి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఏపీకి తుపాను ముప్పు... అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి అనిత



**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24)**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్ తో పాటు ఇతర కీలక అధికారులు పాల్గొన్నారు. తుపాను సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై హోంమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రస్తుత పరిస్థితిని హోంమంత్రికి వివరించారు. నైరుతి, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం సోమవారానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం భారీ వర్షాలు, ఆదివారం అతి భారీ వర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రభావితమయ్యే జిల్లాల యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. "తుపాను కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడటమే మన ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం ముందస్తు సహాయక చర్యలను పటిష్టంగా అమలు చేయాలి" అని హోంమంత్రి స్పష్టం చేశారు. సహాయక చర్యల నిమిత్తం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అవసరమైన ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో 24/7 పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు, అధికారులకు చేరవేయాలని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం మా మంచి ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం.

**- నంద్యాల జిల్లాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలో మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు ప్రారంభం**

**రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం : పాములపాడులో మినరల్ వాటర్ ప్లాంట్లును ప్రారంభించిన డాక్టర్ బైరెడ్డి శబరి**



**పాములపాడు అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్:-** నందికొట్కూరు నియోజకవర్గం, పగిడ్యాల మండలంలోని, భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, జూపాడుబంగ్లా మండలంలోని, రామసముద్రం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, మండల కేంద్రమైన పాములపాడులోని, ఎస్.సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను, శ్రీశైలం నియోజకవర్గం, మహానంది మండలంలోని, శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్, పాణ్యం నియోజకవర్గం, కొండజూటూరు గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ప్లాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలోని, ఎన్ జీ ఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. అలాగే పాణ్యం మండలంలోని, మద్దూరు గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, మండల కేంద్రంమైన పాణ్యంలోని, దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.
ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ టెలికామ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ %డ% నందికొట్కూరు నియోజవర్గం టిడిపి యువ నాయకుడు– కురువ.రమేష్. రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్– తరిగోపుల.నాగేశ్వరరావు, పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్– నరహరి విశ్వనాధ్ రెడ్డి, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ, ఎస్సై– కే.సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ– ఎస్.సువచ్చల, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి. గాండ్ల సురేష్, కే.వెంకటేశ్వర్లు. టేకూరి.సాయి. అన్వర్ భాష, టిడిపి సీనియర్ నాయకులు– కురువ.ఎల్లయ్య, కె.సాయికుమార్. ఎం.రాజశేఖర్, టైలర్ వెంకటస్వామి, వలి భాష, మిట్టకందాల చింతల.కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం నాడు, కర్నూల్ నగరంలోని అశోక్ నగర్ డేవిడ్ కాంపౌండ్ నందు నాయకల్లు సోమసుందరం టీ పాయింట్ టిఫిన్ సెంటర్ జీవనోపాధి జరిగించుటకు పెట్టడం జరిగినది, అందులో భాగంగా రిపేరు చేయించుతూ బండలు పరిపిస్తుండగా రీ మోడలింగ్ చేస్తున్న సోమ సుందరం టీ స్టాల్ నందు పనిచేయుచున్న సమయంలో వర్కర్స్ ను బుధవారము అనగా ఈ నెల 22న నాడు సుమారు మూడు గంటల సమయంలో మేము అనగా సోమసుందరం ముప్పు సాని సుధాకర్ యన్ రాజీవ్ రీచైడు సిద్దయ్య రాజు రెడ్డిపోగు కళావతి అందరము కలిసి పని వారితో పని చేయించుచుండగా టీ స్టాల్ దగ్గరకు చాకలి పరశురామ్ అనే వ్యక్తి అతని అనుచరులు ఆటోలో బైకుల పైన వచ్చి ఎవడ్రా ఇక్కడ ఈ ఫ్లెక్సీ పెట్టినది ఇది రిపేరు చేయించేది ఎవడ్రా ఏ నా కొడుకు రా అని చెప్పి మాపై దుర్భాషలాడి నడిరోడ్డు పైన పబ్లిక్ అంతా చూస్తుండగా మమ్మలను దుర్భాషలాడటం జరిగినది, మేము బాబు పరుశు రాం నువ్వు మాట్లాడే మాటలు భాషా కొంచెం చూసుకుని మాట్లాడు ఎందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు అని చెప్పాం అయినా వినికుండా కులం పేరుతో తిట్టి అవమానపరచడం జరిగినది. ఆలోగా క్యూ ఆర్ టి కి సోమ సుందరం క్యూఆర్ టికీ ఫోన్ చేయగా వాళ్ళు వచ్చేలోగా పరుశురాం అతను అనుచరులు ఇంకా పెట్రోల్ పోసి అంటిస్తా ఎవరికన్నా చెప్పుకోండి మీ దిక్కున చోటే ఏమైనా చేసుకోండి ఎవడు భయపడే ప్రసక్తే లేదు ఇక్కడ అని మమ్మల్ని లంజా కొడుకుల్లారా మాదిగ నా కొడుకుల్లారా ఏమనుకుంటున్నారు మీరు? మీరే మీ పెద్ద ఇదేమి కాదు కులం తక్కువ అంటే ఎవడు భయపడడు అని చెప్పి మమ్మల్ని దూషించడము బూతులు మాట్లాడడం రాళ్లతో కట్టెలతో మా పై దాడి చేయడం జరిగింది. ఇదంతా పబ్లిక్ లో నడిరోడ్డులో అందరూ చూస్తుండగా జరిగినది పోలీసు వారు వచ్చారు వచ్చి వారు మందలించి వెళ్లిపోండి అని అంటుంటే పరిశరాం అనుచరులు అందరు కలిసి నిప్పంటించి పెట్రోల్ పోసి నిప్పంటించేదాకా వెళ్ళాం మేము. ఏం చేసుకుంటారో చేసుకోండి అని చెప్పి మమ్మల్ని బూతులు మాట్లాడడం దాడి చేయడం జరిగినది కాబట్టి ఈ దళితుల పై దాడిని ఖండించి మాకు ప్రాణ రక్షణ కల్పించవలేనని రీమాడల్ చేయించడానికి అని 50 వేల రూపాయలు ఖర్చు పెట్టుకోని రిపేరు చేయించుతున్నాం అయినా అంత ధ్వంసం చేసి మాతో గొడవకు దిగి రాళ్లతో కొట్టడం కట్టెలు తీసుకోవడం ఇష్టం వచ్చినట్టు మాపై బూతులు మాట్లాడి మమ్మల్ని నడిరోడ్డుపై అవమానపరచడము కులం పేరు తో దూషించడం జరిగినది కాబట్టి ఈ చాకలి పరిశరాం అతని అనుచరులపై కఠినమైన చర్య తీసుకుని వారిని అరెస్టు చేసి చట్టపరంగా వారిని శిక్షించవలసిందిగా వేడుకొనుచున్నాము

### బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని

# కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన వైసిపి




**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం నాడు, వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం చాలా బాధాకరం. ఈ సంఘటన చాలా దురదృష్టకరం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో హైదరాబాదు నుండి ప్రయాణిస్తున్న వారు మరికొద్ది నాలుగు ఐదు గంటల్లో గమ్యాన్ని చేరుకునేవారు. దురదృష్టవశాత్తు చిన్నటేకూరు వద్ద ప్రమాదం జరగడం చాలా బాధాకరం. డ్రైవర్ నిర్లక్ష్యం తోనే బస్సు ప్రమాదం జరిగింది. బస్సు ప్రయాణించే సమయంలో టు వీలర్ బైక్ ఢీకొనడం జరిగింది. ఆ సమయంలో బస్సును ఆపితే ప్రమాదం జరిగేది కాదు. 19 మంది మరణానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమేని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ బస్సులు సంబంధించి యజమానులు ప్రయాణం చేసే ప్రయాణికులకు ఇలాంటి ప్రమాదం జరిగే సమయంలో వారికి జాగ్రత్త తీసుకోవడానికి బస్సులో ఇలాంటి జాగ్రత్తలు లేవు. డ్రైవర్లు అందరు కూడా వారికి ఇష్టం వచ్చినట్టు చాలా స్పీడ్ గా డ్రైవింగ్ చేస్తున్నారు. శుక్రవారం నాడు చిన్నటేకూర్ నుండి బెంగళూరు వెళ్లే సమయంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని మా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలియజేస్తున్నము. బస్సు ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వర్షం వస్తే కాలనీలు మునిగిపోతున్నాయి

## ఐఏబీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్దం -తాగునీటి సమస్య, నడిమివంక ప్రొటెక్షన్ వాల్ పై విజ్ఞప్తులు

## 60ఎం.ఎల్.డి నీరు ఇస్తామన్న మంత్రి పయ్యావుల -నడిమివంక ప్రొటెక్షన్ వాల్ కు నిధుల విడుదల పై హామీ

**అనంతపురం జెడ్పి, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
వర్షం వచ్చిందంటే అర్బన్ నియోజకవర్గంలో పలు కాలనీలు నీట మునుగుతున్నాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఐఏబీ సమావేశంలో ప్రస్తావించారు. అనంతపురం జెడ్పి ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ లో జిల్లా నీటిపారుదల సలహా బోర్డు సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో పాటు అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ కడప జిల్లాల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో తాగునీటి కొరత తీర్చేందుకు 60ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసినట్టు చెప్పారు. దీనికి పూర్తి స్థాయిలో నీరు అందితే రుద్రంపేట, నారాయణపురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీలకు తాగునీటి సమస్య తీరుతుందన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 60ఎం.ఎల్.డి నీరు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నడిమివంకకు ప్రొటెక్షన్ వాల్ లేకపోవడం వలన వర్షాలు వచ్చిన సమయంలో కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి కూడా 5కాలనీల్లోకి నీరు చేరిందన్నారు. ప్రొటెక్షన్ వాల్ కు సంబంధించి ప్రతిపాదనలు పంపామని.. జల వనరుల శాఖ కూడా ఆమోదం తెలిపిందన్నారు. అయితే ఆర్థికశాఖ వద్ద క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు. నిధుల సమస్య ఉందన్న మంత్రి పయ్యావుల కేశవ్ త్వరలోనే దీనికి ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు.





# రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

## పలువురు సజీవ దహనం చలించిపోయిన పల్లె సింధూర రెడ్డి , పల్లె రఘునాథ్ రెడ్డి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి



**శ్రీ సత్యసాయి క్రైమ్, పుట్టపర్తి24,(రిపబ్లిక్ న్యూస్):**
కర్నూల్ జిల్లా, కల్లూరు మండలం, చిన్న టేకూరు బస్సు ప్రమాద ఘటనలో పలువురు చనిపోవడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూల్ జిల్లా చిన్న టేకూరు వద్ద ద్విచక్ర వాహనాన్ని ప్రవేట్ బస్సు ఢీ కొట్టడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పలువురు సజీవ దహనం కావడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు . ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు ఘటన స్థలానికి వెళ్లి జరిగిన ప్రమాద ఘటన పై ఆరా తీసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రమాద ఘటన పై పోలీసులు, ట్రాన్స్ పోర్టు అధికారులు క్షుణ్ణంగా పరిశోధన చేసి దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని ,సంబంధిత అధికారులను వారు కోరారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాల్లో దేవుడు మనో ధైర్యాన్ని, ఆత్మస్థైర్యం నింపాలని కోరుకుంటూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు, మృతుల కుటుంబాలకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భూములు ఇచ్చిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించండి

## నీళ్లు ఇస్తే అత్యంత ఘననీయమైన ఉద్యాన పంటలు

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం కళ్యాణదుర్గం, అక్టోబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోనే అత్యధికంగా నీటిపారుదల రంగంలో రాయలసీమకు అధికంగా నిధులు ఇచ్చారని, హంద్రీనీవా కాలువకు నిధులు ఇచ్చి సాగునీటి రంగానికి పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్, జిల్లా సహచర ఎమ్మెల్యేలతో కలసి కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ 2018 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంజురైన బీటీపీ కాలువ పనులు కొంత మేర జరిగాయని అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీటీపీ కాలువ పనులను పూర్తిగా విస్మరించిందని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి తో పలు సార్లు విన్నవించుకోగ అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ .. సూపర్ హిట్ సభలోనూ, అలాగే ఈ ఏడాదే బీటీపీ ప్రాజెక్ట్ పనులపై ఫోకస్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడంతో కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంత రైతుల్లో సంతోషం కన్పిస్తోందన్నారు. కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లిస్తే కాలువ పనులు వేగవంతంగా జరుగుతాయని, కాలువ పూర్తయి నీటిని బీటీపీకి, నియోజకవర్గంలోని 114 చెరువులకు ఇస్తే ఈ ప్రాంత రైతులు వివిధ రకాల ఉద్యాన పంటలతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేయగల వాణిజ్య పంటలను పండిస్తారని పేర్కొన్నారు.. తప్పకుండా రైతులకు సాధ్యమైనంత త్వరగా పరిహారం అందివ్వాలని సమావేశంలో కోరారు.




# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం ప్రతినిధి,అక్టోబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

**వాహనాల పార్కింగ్ స్థలాలను గుర్తించాలి**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా వాహనాల పార్కింగ్ స్థలాలను గుర్తించాలని, నగరపాలక సంస్థ, ట్రాఫిక్ అధికారులు జాయింట్ తనిఖీ చేసి ప్రైవేట్ భూములను కూడా గుర్తించాలన్నారు. గుత్తి - గుంతకల్లు రోడ్ లోని రోడ్ మరియు ఆర్ఓబిని, రాప్తాడు వద్ద రైల్వేలైన్ ఉన్న బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేసి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా బస్సులను ఆపేందుకు గుర్తించిన స్థలాల్లోనే మార్కింగ్ వేసి అక్కడే బస్సులు నిలిపేలా మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం చేసుకొని ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఐసి వారు అభివృద్ధి చేసిన ఐరాడ్ యాప్ లో సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి వివరాలను డేటా ఎంట్రీ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు 100 శాతం డేటా ఎంట్రీ చేయాలని, పెండింగ్ ఉండడానికి వీలులేదని, డేటా ఎంట్రీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి నిత్యం శిక్షణ నిర్వహించాలన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ లు వారి పరిధిలోని ఆసుపత్రులలో ఎన్ఐసి వారితో సమన్వయం చేసుకుని ఐరాడ్ యాప్ లో డేటా ఎంట్రీ నమోదు చేయించాలన్నారు. నగరంలోని తపోవనం బైపాస్ వద్ద జాతీయ రహదారిలో స్ట్రీట్ లైట్లను టౌన్ డీఎస్పీతో సమన్వయం చేసుకొని నేషనల్ హైవే వారు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుల్ ప్రాణాలు చాలా ముఖ్యమని, వారి ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

**భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలి**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీరరాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకిర్, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్.అండ్.బి ఈఈలు రాజగోపాల్, ప్రసాద్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, డిసిహెచ్ఎస్ నవీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# మెడికల్ కళాశాలలో వైట్ కోట్ వేడుక

**అనంతపురం వైద్యం, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురంలో ప్రభుత్వ వైద్య కళాశాల 2025%-%26 బ్యాచ్ లోని మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థుల కోసం శరీర నిర్మాణశాస్త్ర విభాగంలో నిర్వహించిన "కాడవరిక్ ఒత్ , వైట్ కోట్" వేడుక 2025 అక్టోబర్ 24న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అదనపు డీఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయశ్రీ విద్యార్థులకు సేవా భావం, నిజాయితీ, అంకితభావం, నిబద్ధత వంటి విలువలను ప్రాముఖ్యత నిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే విద్యార్థులు మృతదేహాలను గౌరవంతో చూడాలని, వాటి ద్వారా నేర్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ షారన్ సోనియా వైద్య వృత్తి సమాజానికి మానవ సేవ చేయడానికి, ఆరోగ్యాన్ని అందించడానికి అవకాశం కలిగించే అత్యంత పవిత్రమైన వృత్తి అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సమయంలో, శరీర నిర్మాణశాస్త్ర విభాగంలోని డిసెక్షన్ హాల్లో విద్యార్థులు మానవ శరీర నిర్మాణాన్ని గౌరవంతో, గోప్యతతో అధ్యయనం చేయాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కాడవర్ ప్రతిజ్ఞను విభాగాధిపతి డాక్టర్ ఎస్. ఉమామహేశ్వరరావు అధ్యాపక బృందంతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అండర్ గ్రాడ్యుయేట్ కోఆర్డినేటర్, ఫార్మకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ శ్రావణి, అలాగే శరీర నిర్మాణశాస్త్ర విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం. నరేంద్ర నాయక్, డాక్టర్ ఎస్. అహ్మద్ పీర్, డాక్టర్ పి. పద్మజా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. షహజీర్, ఎం. పునర్జీవన్ కుమార్, ఓ. భాను, పీజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఆర్.బి.ఎస్.కే మొబైల్ వాహన రవాణా సేవలు ప్రారంభం

## -డిఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి

**అనంతపురం వైద్యం, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె) శుక్రవారం మొబైల్ వాహనాన్ని డిఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం గత ఏడాది నవంబర్ 14వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చు లోపాలను గుర్తించిన పిల్లలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు గుర్తించిన పిల్లలను జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి ఈ వాహనం ద్వారా అనంతపురం జిల్లా కేంద్రానికి రిఫరల్ సిస్టం ద్వారా తీసుకురావడం జరుగుతుందన్నారు. తదుపరి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఓపి నంబర్ 99 లో సత్వర చికిత్స కేంద్రం నందు చికిత్సలు అందిస్తారన్నారు. చికిత్స అనంతరం పిల్లలందరినీ తిరిగి వారి స్వస్థలాలకు ఇదే వాహనంలో చేరుస్తామన్నారు . ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నారాయణస్వామి, డి ఈ ఐ సి మేనేజర్ శ్రీమతి రజిత, డెమో నాగరాజు, డిప్యూటీ డెమో త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.ద



# మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల చంద్రన్న బీమా

## ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందజేత

**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అన్నది ఒక భరోసా లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం గంతిమర్రి గ్రామానికి చెందిన ముసలప్ప అనే టీడీపీ కార్యకర్త కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ముసలప్పకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో చంద్రన్న ప్రమాద బీమా క్రింద రూ.5 లక్షల రూపాయలు మంజూరైంది. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం పార్టీ కార్యాలయం నుంచి రాగా ఈ పత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ముసలప్ప కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సునీతకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ పెద్ద మరణించారన్న బాధ నుంచి ఆ కుటుంబం త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు. ఎంతో మంది కార్యకర్తలకు సభ్యత్వ నమోదు ఒక ఆసరాగా మారిందన్నారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు అండగా ఈ సభ్యత్వ నమోదు ఉందన్నారు. కేవలం వంద రూపాయలతో 5లక్షలు ఇన్సూరెన్స్ వచ్చేలా చేసిన.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# ఇళ్లను కూల్చాలని చూస్తున్నారు

**జీపీఏ చేయించుకున్న శ్రీరాములు, సుభాష్‌రెడ్డి**

**కలెక్టర్ తో ఫొటోలు తీయించుకోవడం వెనుక ఉద్దేశమేమి**

**176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు**

**జిల్లా రిజిస్టర్‌తో పాటు వీఆర్వో, ఎమ్మార్వో, సర్వేయర్ అందరూ సస్పెండ్ అవుతారు**

**ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడదాం**

**రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**అనంతపురం రాప్తాడు రూరల్, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పులి రక్తం రుచి మరిగింది. ఆ పులికి దయ, జాలి, కరుణ అనేదేమీ ఉండదు. డబ్బులు మాత్రమే కావాలి. మనందరం ఉద్యమిద్దామని రాప్తాడు మాజి ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. పాపంపేట శోత్రియం భూములు 932 ఎకరాలను కబ్జా చేయడమే అంతిమ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా 296 ఎకరాల అన్ రిజిస్టర్డ్ జిపిఏ, 20 ఎకరాల రిజిస్టర్ జీపీఏను ముందు పెట్టుకుని 176 ఎకరాల భూములను వ్యవసాయ భూములుగా చూపిస్తూ పొజిషన్ సర్టిఫికెట్లు పొందారు. సర్వేయర్, వీఆర్ఓలను లోబరుచుకున్నారు. ఇళ్లను కూల్చయినా, లేదంటే నివాసాలున్న వారితో డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు. ఇక ఖాళీ స్థలాలకు కబ్జాలు చేయాలని అధికార పార్టీకి చెందిన కొందరు కుట్ర పన్నారు. దీన్ని అడ్డుకోవడానికి ఈ ప్రాంత ప్రజలందరూ సమాయత్తమయ్యారు.. ఈ భూములను మ్యుటేషన్ చేయాలంటూ ఈరోజు కోర్టులో ఈ కేసుకు సంబంధించిన వాదనల్లో రాచూరి కిరణ్‌కు సంబంధించిన ప్లీడరు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వ ప్లీడరు వ్యతిరేకించలేదు. ఇక్కడ వ్యవసాయ భూములు ఎక్కడున్నాయి. 50 ఏళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారులు, ఆటో కార్మికులు దాదాపు 10 వేలమంది ఉంటున్నారు.
50 శాతం మంది బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్లను నిర్మించుకున్నారు. రాచూరు, గొల్లపల్లి కుటుంబాలు అమ్ముకున్న ఈ భూములకు నెల్లూరు సెటిల్‌మెంట్ పట్టాలు వచ్చాయి. ఆ రెండు కుటుంబాలకు ఒక సెంటు భూమికూడా లేదు. జీపీఏ చేయించుకున్న శ్రీరాములు, సుభాష్‌రెడ్డి తదితరులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేయడం, వారితో కలిసి ఫొటోలు తీయించుకోవడం వెనుక ఆంతర్యమేమిటి. సబ్ రిజిస్టర్‌ను సస్పెండ్ చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రిజిస్టర్, రెవెన్యూ కార్యాలయాల్లో ఉన్న రికార్డులు, ఇక్కడ నివాసాలుంటున్న వారి వద్ద ఉన్న హక్కుపత్రాలు తీసుకుని కౌంటరు దాఖలు చేయాలి. 176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చిన సర్వేయర్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఎందుకు సస్పెండ్ చేయలేదు. సంతకం నాదికాదు అని ఎవరో ఫోర్జరీ చేశారని చెబుతున్న వీఆర్ఓ ఎందుకు ఫిర్యాదు చేయలేదు. పొజిషన్ సర్టిఫికెట్ జారీ అధికారం వీఆర్ఓకు ఉండదని చెబుతున్న తహశీల్దార్...ఆ భూములకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చిన వీఆర్ఓపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు. మిమ్మల్ని విభజించాలని చూస్తున్నారు. పరిటాల సునిత, శ్రీరామ్ వద్దకు పోదాం రమ్మని పిలుస్తున్నారు. కలెక్టర్ వద్ద కూర్చుని 20 ఎకరాల జీపీఏను రద్దు చేయించేందుకు కోర్టులో అఫడవిట్ చేయించాలని ఎమ్మెల్యే పరిటాల సునితకు సూచించారు. ఈ కేసులో జిల్లా రిజిస్టర్‌తో పాటు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిన వీఆర్ఓ, ఎంఆర్ఓ, సర్వేయర్ అందరూ సస్పెండ్ అవుతారు. తప్పుడు ధ్రువపత్రాలు జత చేసిన వారిపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి. శోత్రియం భూములపై ఎలాంటి అక్రమ రిజిస్టర్లు చేయమంటూ కలెక్టర్ ప్రకటన జారీ చేయాలి. కలెక్టర్ పారదృకంగా ప్రజలపక్షాన మాట్లాడకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం. పాపంపేట నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్, ఆయన ఇంటినీ ముట్టడిస్తాం. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొంటాం. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడదాం.





# తిరుమల నిత్య అన్నదానానికి విజయవాడ టిడిపి సేవా హారతి

## - నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో లారీ కూరగాయల పంపిణీ ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలోని 23వ డివిజన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి, టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి కూరగాయల లారీ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కీ.శే. మండవ కుటుంబరావు ఆశీస్సులతో, విజయవాడ నుండి ప్రతి నెల ఒక లారీ (10 టన్నుల) కూరగాయలను తిరుమల నిత్య అన్నదాన పథకానికి పంపించ నున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర విచ్చేసి జెండా ఊపి లారిని ప్రారంభించారు. బొండా ఉమా మాట్లాడుతూ %-%"ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం. తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి సహకరించడం అత్యంత అభినందనీయం. మండవ కుటుంబరావు ఆశీస్సులతో ఈ కార్యక్రమం



కొనసాగడం ఆయన సేవా స్ఫూర్తికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతూ, సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది," అని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "తిరుమల నిత్య అన్నదాన పథకానికి కూరగాయ లను అందించడం ద్వారా భక్తు లకు మెరుగైన సేవలు



అందించ డానికి ఇది దోహదంఅవుతుంది. ఈ సేవా కార్యక్రమం తెలుగుదేశం పార్టీ యొక్క సామాజిక బాధ్యతను ప్రతిబిం బిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్ర మాలను పార్టీ కొనసాగిస్తుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వెజిటేబుల్ మార్కెట్ నాగు, చింత దుర్గారావు, సమతా మెడికల్ సాయి, గరిమెళ్ళ చిన్న, రాము, రాజు, రవి, కిషోర్, కుమార్ రత్న, సూర్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "ప్రజా ఉద్యమం" - వైఎస్ఆర్సీపీ నేతల ఆవిష్కరణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఈ నెల 28న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చేపట్టనున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక ర్యాలీ కు సంబంధించిన "ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్, ఎం.డి.రూహుల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య హక్కులను హరించే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడానికి చేసిన యత్నాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమాన్ని చేపడుతోందని తెలిపారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేత ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో గోపాలకృష్ణ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే వారి సమస్యలను తెలుసుకున్నారు. తర్వాత ఆయన జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ను కలిసి రైతుల సమస్యలపై చర్చించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, "రెండు మూడు రోజుల్లో తేమ శాతం ఆధారంగా మిల్లర్ల తో చర్చించి సరైన నిర్ణయం తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, "రైతుల శ్రమకు తగిన మన్నన లభించేలా




ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందు లు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు జరుగుతుం దని" తెలిపారు. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు %ం% గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, జగ్గయ్యపేట %ూజూ% చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, జగ్గయ్యపేట సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, కాచవరం కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, గ్రామ నాయకులు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్సా కుటుంబం అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** వత్సవాయి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన పర్సా కృష్ణ %-% ఉషా దంపతుల మనవడు, పర్సా గోపి %-%గాయత్రి దంపతుల కుమారుడు చి.జే.సాయి వెంకట్ అన్నప్రాసన వేడుకలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ



సందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి దీవించిన ఆయన, కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. తరువాత ఎమ్మెల్యే గ్రామంలోని మాజీ సర్పంచ్ బొల్లా బాబు ప్రసాద్ ను వారి నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాచినేని పాలెం ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వర రావు, కట్టా వెంకట నరసింహా రావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, సాధినేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ కేసినేని చిన్నితో విభేదాలు లేవు

## కొలికపూడి అసత్య ఆరోపణ లను ఖండించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యక్తిగత వివాదా లను సమర్థించుకోవడానికి నందిగామ నియోజకవర్గం, ప్రజాప్రతినిధులను అనవసరం గా వివాదాల్లోకి లాగడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నందిగామ ఎమ్మెల్యే %ం% ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రకటన విడుదల చేశారు. తన ఒంటికి అంటిన బురదను ఇతరులకు రుద్దాలని చూడటం రాజకీయ అపరిపక్వతకు పరాకాష్ట అని వ్యాఖ్యానించిన ఆమె, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే బహిరంగ ఆరోపణలు చేయకుం డా సమస్యలను అధిష్టానం వద్ద పరిష్కరించుకోవాలని సూచించారు. విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) తో ఎలాంటి విభేదాలు లేవని, నందిగామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, ఆయుష్ హాస్పిటల్, రైల్వే అభివృద్ధి వంటిపలు ప్రాజెక్టులు ఎంపీ చిన్ని సహకారంతో సాధ్యమ య్యాయని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ఎన్నికలు, ఇసుక అంశాలపై కొలికపూడి చేసిన వ్యాఖ్యలునిరాధారమని, పార్టీ మార్గదర్శకాల ప్రకారం ఎంపీతో సంపూర్ణ ఏకాభిప్రాయం తో నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. వ్యక్తిగత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడా నికి ఇతరులను వివాదాల్లోకి లాగడాన్ని వెంటనే నిలిపివేయా లని ఆమె హెచ్చరించారు.

# సంస్థ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

## -డా. పసుపులేటి హరిప్రసాద్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 184వ బోర్డు సమావేశం గురువారం సాయంత్రం విజయవాడ గాంధీ నగర్‌లోని ఏపిహెచ్‌డీసీ లేపాక్షి



కార్యాలయంలో జరిగింది. సంస్థ చైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన, వైస్ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్ ఎం. విశ్వ సమక్షంలో ఈ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి, ప్రోత్సాహం, కళాకారుల సంక్షేమానికి తీసుకుంటున్న మరియు తీసుకోవాల్సిన చర్యలపై విశదంగా చర్చించారు. అదేవిధంగా మార్కెటింగ్ అభివృద్ధి, కళాకారుల ప్రోత్సాహం, సంస్థ అభివృద్ధి కార్యక్రమాల వ్యూహాలపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భం గా చైర్మన్ డా.హరిప్రసాద్ మాట్లాడుతూ, "హస్తకళల రంగం రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు ప్రతీక. కళాకారుల సృజనాత్మకతకు సరైన మార్కెట్ లభించేందుకు ప్రతి ఒక్కరూ సంస్థ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని తెలిపారు. అనంతరం నూతనం గా నియమితులైన డైరెక్టర్లు ఆర్. డి.ఎస్.ప్రసాద్, గంగల్ల జీవిత, పొగాకుల సోమశేఖర్, పుట్టం శ్రీనివాసుల రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బోర్డు సభ్యులు మరియు సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** పాడి రైతుల సంక్షేమం కోసం సామాజిక పశువుల చావిడులను (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) సక్రమంగా నిర్వహించేందుకు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం, జగ్గయ్యపేట మండలం బండిపాలెం, పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెం ప్రాంతాల్లోని సామాజిక పశువుల చావిడు లను పరిశీలించిన కలెక్టర్, ఈ షెల్టర్లు పాడి రైతులకు ప్రత్యక్ష లాభాన్ని ఇవ్వాలని సూచించారు. ఒక్కో షెల్టర్‌లో 20 పశు వుల వసతి కోసం ఏర్పాట్లు చేశారు, వీటిని పాడి రైతుల బృందం నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

కలెక్టర్ %ఖుఎతీఱఝ% షెల్టర్లను పశు వసతి కేంద్రాలుగా అభివృద్ధి చేసి, అవసరమైన మేత, దాణా అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాడి రైతుల



ఆదాయం పెరగడానికి వ్యవసాయం తో పాటు పాడి వ్యవస్థను కూడా అభివృద్ధి చేయాలనేది లక్ష్యమని స్పష్టం చేశారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య గండ్రాయిలో కొత్త షెల్టర్ నిర్మాణానికి



ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అలాగే, డొంక రోడ్ల సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.

సుబ్బాయి గూడెంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పశువుల వ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డ్వామా పీడీ రాము, జగ్గయ్యపేట ఎంపీడీవో జి. నితిన్, పెనుగంచిప్రోలు ఎంపీడీవో శ్రీను, ఏపీడి లక్ష్మీ కుమారి, పశువర్ధక శాఖ డిడి, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలు మంగళగిరి డీజీపీ కార్యాలయంలో సైబర్ క్రైమ్ పోలీస్‌లకు వినతిపత్రం అందజేత

**విజయవాడ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** వైసీపీ నేతలు కల్తీ మద్యాన్ని అరికట్టమని, కూటమి చేస్తున్న తప్పులను, అవినీతిని ప్రశ్నించి నందుకు తప్పుడు కేసులు బనా యిస్తున్నారని ఆరోపిస్తూ మంగళగిరి డీజీపీ కార్యాలయం లో సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వైసీపీ నేతల డిమాండ్ ప్రకారం, సమగ్ర



విచారణ జరిపి నిందితులను గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు:ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు: దేవినేని అవినాష్మాజీ మంత్రులు: జోగి రమేష్, వెలంపల్లి శ్రీనివాసరావుఎమ్మెల్సీ: మొండితోక అరుణ్ కుమార్మాజీ ఎమ్మెల్యే: మల్లాది విష్ణునగర మేయర్: రాయన భాగ్యలక్ష్మి

# జగ్గయ్యపేటలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన 11 మంది అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకు న్నారు. వారి వైద్య ఖర్చులను గమనించి, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసారు. ఈ దరఖాస్తు ఫలితం గా, ?3,43,234 మొత్తం ఆ 11 మందికి మంజూరు చేయబడిం ది. ఎమ్మెల్యే స్వయంగా చిల్లకల్లు గ్రామానికి వెళ్లి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, ముత్తినేని అశోక్, రావూరి శ్రీనివాసరావు, షేక్ సుభాని, మల్లెబోయిన జ్వాల, డోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్, ఆల్లూరి రమణ, నాయిని రజిని, జిల్లపల్లి రాంబాబు, గొర్రెపాటి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ నియోజకవర్గంలో అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి 10.77 లక్షల చెక్కులు అందజేత

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ, సెంట్రల్ నియోజక వర్గంలోని పేద, ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్న, అనారోగ్యం తో బాధపడిన వ్యక్తులకు సీఎం సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా ?10,77,000 చెల్లించబడినట్లు ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం విజయవాడ సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో పలు డివిజన్లకు చెందిన బాధితులకు చెకులు అందజేయ బడినవి. ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ, గత జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రభుత్వ వైద్యం పేదలకు అందని పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ కార్పొరేట్ వైద్యాన్ని ఖరీదైనదిగా చేసి సామాన్యుల కోసం అనర్హత కలిగించారని విమర్శించారు. మరోవైపు,



2014%-%2019 కాలంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రభుత్వ వైద్యశాలలు ఉచిత వైద్యం, రక్త పరీక్షలు, మందులను అందించా యని గుర్తు చేశారు. ప్రస్తుతం, ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునిక పరికరాలతో, పూర్తి స్టాఫ్‌తో అభివృద్ధి చేస్తూ, డివిజన్ల స్థాయిలో 14 ప్రాథమిక వైద్యశాలల్లో ఉచిత వైద్యం, ల్యాబ్ పరీక్షలు,



మందులు అందించడం కొనసాగుతున్నది. సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రజలకు భవిష్యత్తులో కూడా ప్రభుత్వ వైద్యం అందించడం లక్ష్యంగా ఉందని బొండా ఉమా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ధర్మకర్తల మండలి సమావేశం

**శ్రీశైలం మండలం 24 అక్టోబర్ (రిపబ్లిక్ న్యూస్):**



ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఎ.వి.రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె.కాంతివర్ధిని, శంకరశెట్టిపిచ్చయ్య, జె.రేఖాగౌడ్, ఎ.అనిల్‌కుమార్ డి. వెంకటేశ్వర్లు, బి. వెంకటసుబ్బారావు, సిహెచ్ కాశీనాథ్, యం.మురళీధర్, సుబ్బలక్ష్మి, పి.యు. శివమ్మ, జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు కె.నాగమల్లేశ్వరరావు, వి. కోటారెడ్డి, బి.చంద్రమౌళీశ్వరరెడ్డి, కె. సుధాకరరెడ్డి, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు గారు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అ లాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు.నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14 న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18 వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సు ప్రమాదంలో 20 మంది మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్

**డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం..**
**ప్రభుత్వం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి.**



**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సు దగ్ధమై 20 మంది ప్రయాణికులు మరణించడం,పలువురు తీవ్ర గాయాలు పాలుకావడం బాధాకరమని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,మృత దేహాలను స్వగృహాలకు తరలించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గాయపడిన క్షతగాత్రులకు అత్యవసర చికిత్స అందించాలని కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ మహేంద్ర,సీఐ సత్యనారాయణ

**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్)**



రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం డిఎస్పీ ఎస్. మహేంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిఎస్పీ,సీఐ లకు ఎస్సై డి రమేష్ బాబు పోలీస్ సిబ్బంది సెల్యూట్ చేసి స్వాగతం పలికారు.డిఎస్పీ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా,రౌడీయుజం, అక్రమ మద్యం,గంజాయి ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని డిఎస్పీ హెచ్చరించారు.మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు.పోలీస్ సిబ్బంది ముందుంటారన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జనజీవానికి ఆటంకాలు లేకుండా చూసేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలం లోని కర్ణాటక సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక పోలీస్ లను పెట్టామని డిఎస్పీ,సీఐ తెలిపారు.అక్రమ మద్యం, జూదం పై నిఘా ఉంచామన్నారు.కొత్త వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక ధ్రుష్టి పెట్టామని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ లపై ఉందన్నారు. పంచాయతీ సచివాలయాల మహిళా పోలీస్ లతో డిఎస్పీ సమావేశం నిర్వహించి గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా మద్యం,కోడిపందేలు,పేకాట నిర్వహిస్తున్నారా మహిళా పోలీస్ లను అడిగారు.ఎక్కడా బెల్ట్ షాపులు,పేకాట,కోడిపందేలు లేవని డిస్పికి మహిళా పోలీసులు తెలిపారు.ఈ తనిఖీల్లో సీఐ సత్యనారాయణ తో పాటు ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్సై డి. రమేష్ బాబు డిఎస్పీ ఎస్ మహేంద్ర కు వివరణ తెలియజేశారు.ప్రతిరోజు మా సిబ్బందితో కలిసి కర్ణాటక భార్డర్ లో తనిఖీ నిర్వహించడం,పలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రామ ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోరాదని వారికి సలహాలు ఇస్తున్నామని డిఎస్పీ కి తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ మహేందర్, సీఐ సత్యనారాయణ,ఎస్సై డి. రమేష్ బాబు,పోలీస్ సిబ్బంది,సచివాలయం మహిళా పోలీస్ లు పాల్గొన్నారు.

# కుప్పం,వైఎస్సార్సీపి యువ నాయకులు కిరణ్ కృష్ణ ఎమ్మెల్సీ భరత్ ను పార్టీ ఆఫీస్ లో మర్యాదపూర్వంగా కలవడం జరిగినది

**కుప్పం రిపబ్లిక్ న్యూన్ అక్టోబర్ 24**



ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారుమీరు ఎంతోమంది పై కేసులు పెట్టి అనేక రకాలుగా వైయస్సార్సీపి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని వారిని పలు రకాలుగా అక్రమ కేసులు బనాయిస్తూ ఇంకొకటి పెట్టినా లేకపోతే ఎన్ని రకాలు గా కేసులు పెట్టిన మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. కచ్చితంగా ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతామని తెలియజేస్తున్నాము ఎక్కడా కూడా వైయస్సార్ పార్టీ కార్యకర్తలుగాని లేకపోతే నాయకులు గానీ ఎక్కడా గానీ అధైర్య పడే పరిస్థితి ఉండదని కుప్పం యువ నాయకులు కిరణ్ కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపిన వాటన్నిటికి భయపడకుండా వాటిని తట్టుకొని నిలబడతామని ఇది ఇలా ఉండగా ఈ కూటమి ప్రభుత్వం వైయస్సార్ పార్టీ యువ నాయకులు కృష్ణ కిరణ్ పేర్కొన్నారు హామీలు అమలకు ప్రాధ్యానత కల్పించని కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మార్పించేందుకు వైయస్సార్సీపి నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు ఇబ్బందులు గురిచేస్తున్నారు ఆయన మండిపడ్డారు

# గంగమ్మ ఆలయంలో రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్**

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే ఆలయంలో అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం భక్తుల సమక్షంలో రాహుకాల సమయం నందు అభిషేకం చేశారు ఈ అభిషేకంలో పాల్గొన్న వారికి సకల సుఖాలు శుభాలు జరుగుతాయని వేద పండితులు అంటున్నారు ఈ సందర్భంగా అభిషేకానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం పాత కళ్యాణ్ కట్ట వద్ద అన్నప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార ఆర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 24,(రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేత కాలనీలో శుక్రవారం వెల్డింగ్ దుకాణం తెరుస్తుండగా నాసిర్ (18) అనే యువకుడు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై స్థానికులు తెలిపారు.

## హెూటల్లలోని ఆహార పదార్ధాలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్



**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)**అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లె పట్టణంలో వున్న పలు హెూటళ్ళను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,మున్సిపల్ శానిటరి అధికారి వెంకటసుబ్బయ్య.. ఆహార నాణ్యత,పరిశుభ్రత మరియు భద్రతా ప్రమాణాలను తనిఖీ చేస్తారు.ముఖ్యంగా వంటగది,ఆహార నిల్వ ప్రాంతాలు మరియు ఆహార పదార్థాల నాణ్యత వంటివి పరిశీలిస్తారు.వారు ఉపయోగించే మసాలాలు, నూనెలు మరియు ఇతర పదార్థాల నాణ్యతను పరిశీలించారు.అవసరమైతే, వారు పరీక్షల కోసం ఆహార నమూనాలను సేకరించి, నియమాలకు అనుగుణంగా లేని వాటిపై చర్యలు తీసుకుంటారు.హెూటల్లోని ఆహార పదార్థాలు కల్తీ కాకుండా ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుకుండా చూసే బాధ్యత తమపై ఉందని అలా జరిగితే హెూటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్ష అమలవుతుందని తెలియజేశారు.



# నందిగామలో సుంకర సూర్యనారాయణ కు నివాళి




**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ అక్టోబర్24 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ ప్రముఖ న్యాయవాది, పట్టణ ప్రముఖులు సుంకర సూర్యనారాయణ మృతికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గాఢ సంతాపం తెలిపారు.

డాక్టర్ జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి సూర్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల అర్పించి నివాళి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుంకర సూర్యనారాయణ నందిగామ ప్రాంతంలో ప్రజా సేవలో అచంచలమైన నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న బీఎస్పీ పార్టీ నాయకుడు



**గుత్తి అక్టోబర్ 24(రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊటకల్ గ్రామంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిద్దె ఓబులేష్ ఆహ్వానం మేరకు అన్న మిద్దె పెద్దబందన్న కుమారుడు నవీన్ కుమార్ మధుమతి లా వివాహ వేడుకలకు పాల్గొన్న బీఎస్పీ పార్టీ నాయకుడు యం రామాంజనేయులు మిద్దె ఓబులేష్ స్నేహితులు ఆదినారాయణ రాజు మోహన్ బాబు నరసింహులు రంగా మిద్దె రంగా వారు బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు

# మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన పుంగనూరు జనసేన నాయకులు



**పుంగనూరు ప్రతినిధి అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను పుంగనూరు జనసేన పార్టీ నాయకులు కలిశారుమూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి వచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుంగనూరు నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని అదేవిధంగా పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి కృషి చేయాలని నాయకులను ఆదేశించినట్లు వారు వివరించారు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కోలా సోమశేఖర్, పుంగనూరు జనసేన పార్టీ ఇంచార్జ్ సిరువేలు చిన్న రాయల్, పిఎస్సి చైర్మన్ రమణ రాయల్, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్ ఎన్ఆర్ఐ వింగ్ కుమార్ రాయల్ రూరల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం సోమల మండల అధ్యక్షులు భూషణ్ రాయల్ చౌడేపల్లి మండల నాయకులు గందోడి చరణ్ రాయల్ పులిచర్ల మండల దీప మోహన్ మునికృష్ణ, కదిరిప్ప, అంజి నవీన్ రాయల్ హేమంత్ రాయల్ ఏఎంసీ డైరెక్టర్లు మురళి, రెడ్డి శివ, కలిసి దుశ్శాలువతో సత్కరించారు.

# మైనార్టీ యువతకు " జర్మనీ"లో ఉద్యోగ అవకాశాలు

**ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం -నవంబర్ 2 తేదీ వరకు దరఖాస్తులకు అవకాశం**

**నెలకు రూ.2.60 లక్షలుపైబడి జీతం -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలోని మైనారిటీ యువతకు జర్మనీ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం నేతృత్వంలో కల్పిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏపీ ఎస్ ఎస్ డి సి ), ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( ఓ ఎం సి ఏ పి ), ఐ ఈ ఎస్ ల సహకారంతో, జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.రెండు సంవత్సరాల ఐటిఐ లేదా మూడు సంవత్సరాల ఎలక్ట్రిషియన్ ట్రేడ్ విద్యార్హతతో ఉత్తీర్ణత సాధించిన వారు జర్మనీ ఉద్యోగాలకు అర్హులన్నారు.వయో పరిమితి గరిష్టంగా 30 సంవత్సరాలు లోపు ఉన్నవారు,కనీసం రెండేళ్ల సంబంధిత ఎలక్ట్రిషియన్ పనులలో అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

**నెలకు 2.60 లక్షలు పైబడిన జీతంతో ఉద్యోగాలు**

జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి భారీగా జీతం ఉంటుందని మంత్రి ఫరూక్ తెలిపారు.నెలకు 2,600 నుండి 2,700 యూరోలు ( భారత కరెన్సీలో రూ. 2.60 లక్షల నుండి రూ.2.70 లక్షలు) జీతం పొందవచ్చునని అన్నారు.రెండేళ్ల ఒప్పందం మేరకు జర్మనీలో ఉద్యోగాలు



చేసుకోవడానికి వీలు ఉందని తెలిపారు.ఒప్పందం ప్రకారం అదనపు పనికి అదనపు జీతం, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు.జర్మనీలో అవసరమయ్యే అక్కడి స్థానిక గుర్తింపు, అనువాద ఖర్చులను యజమాని భరిస్తారని, వసతి,రాక (ఆరైవల్) సహాయంను అక్కడ యజమాని అందిస్తారని తెలిపారు.జర్మనీలో 6 నెలల ప్రొబేషన్ కాలం పూర్తయిన తర్వాత 1000 యూరోలు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు.

**నవంబర్ నుండి జర్మనీ భాష పై శిక్షణ**

జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అర్హులకు జర్మనీ భాషపై పట్టు సాధించేందుకు వీలుగా ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్టు మంత్రి ఫరూక్ తెలిపారు. దాదాపు 12 లేదా 14 వారాల పాటు జర్మన్ భాష లోని ఏ-1,ఏ-2 స్థాయిల వరకు క్లాస్ రూమ్ శిక్షణ ను తాత్కాలికంగా రాజమండ్రి లో ఏర్పాటు చేసి రోజుకి 8 గంటలపాటు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు ఖర్చును అభ్యర్థులే భరాయించాల్సి ఉంటుందని వెల్లడించారు.దరఖాస్తు, శిక్షణ కోసం ఫీజు రూ.1.15 లక్షలు ను మూడు వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందన్నారు.విమాన,వీసా తదితర ఛార్జీలు కూడా అభ్యర్థు లు స్వయంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. జర్మనీలో ఉద్యోగాల కోసం నవంబర్ 2వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. చెల్లుబాటు అయ్యే పాస్ పోర్టు, గతంలో పనిచేసిన కంపెనీల నుండి రిలీవింగ్ లెటర్,సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మైనారిటీ అభ్యర్థులందరూ వారి యొక్క బయోడేటా స్కిల్ ఇంటర్నేషనల్ ఏపీ ఎస్ ఎస్ డి సి. ఇన్ కు ఆన్లైన్ ద్వారా పంపించాలని మంత్రి కోరారు. మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల అభ్యర్థులు 9988853335, 8712655686, 8790118349, 8790117279 సెల్ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, అర్హులైన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# స్త్రీల మరుగుదొడ్లకు మోక్షం ఎప్పుడు



**-నిర్వహణ లేక శిధిలావస్థకు చేరుకున్న మరుగుదొడ్లు**

**-పాములు యదేచ్ఛగా స్వైర విహారం**

**-కుక్కల కళేబరాలతో కంపు కొడుతున్న మరుగుదొడ్లు**

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 24,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ నందు కొన్ని సంవత్సరాల కిందట ప్రభుత్వము ఆడవారి కోసం వారి ఆత్మ గౌరవం నిలబెట్టడం కోసం ఖాళీ స్థలంలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించడం జరిగింది. కొన్ని సంవత్సరాలు పాటు అవి సజావుగానే సాగిన వాటి నిర్వహణ, నిధులు లేక పట్టించుకునే నాధుడు లేక అవి నేడు శిధిలావస్థకు చేరుకున్నాయి. ఖాళీ స్థలం మొత్తం కూడా ముళ్ళకంచెలు గచ్చ పొదలతో నిండిపోయింది. లోపలికి వెళ్లడానికి కూడా దారి లేనంతగా ముళ్ళ చెట్లు నిండిపోయి కాళ్లకు గుచ్చుకుంటున్నాయి.పాములు యదేచ్ఛగా తిరుగుతూ మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మరుగుదొడ్లలో పాచి పట్టి మహిళలు కాలు జారిపడిన సందర్భాలు ఉన్నాయి కాబట్టి నిర్వహణ అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వాపోతున్నారు. పాము కాటు వలననో మరి దేని వలననో కానీ మరుగుదొడ్లలో కుక్క కళేబరం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో కనిపించింది దాని కంపుకు అటువైపుకు వెళ్లడానికి ఎవరూ సాహసించలేకపోతున్నారు. మరుగుదొడ్లకు తలుపుల గడియలు పనిచేయడం లేదు



తలుపులు విరిగిపోయాయి. మహిళల ఆత్మగౌరవం కోసం నిర్మించిన సామూహిక మరుగుదొడ్లలో కొళాయిలు పనిచేయడం లేదు ఉన్న కొళాయిలు విరిగిపోయి నీరు రావడం లేదు చివరికి సింటెక్స్ కు సరఫరా కాబడే వాటర్ పైపులు కూడా చెడిపోవడంతో సింటెక్స్ కు నీరు అందడం లేదు దాంతో మహిళలు నీరు లేక అవస్థలు పడుతున్నారు ఎవరికి వారు మహిళలు ఇంటి నుండి ఒక్కొక్క బకెట్ నీటిని తీసుకువెళ్లి మరుగుదొడ్ల శుద్ధికి ఉపయోగించడం జరుగుతుంది. నిత్యం సౌకర్యాలు లేక మరుగుదొడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. నిర్వహణ లేక మరుగుదొడ్లు కంపు కొట్టి ఎందుకు పనికిరాని విధంగా తయారయ్యాయి కాబట్టి మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి తక్షణమే స్పందించి తమ మరుగుదొడ్లను బాగు చేయించి సింటెక్స్ ట్యాంకుకు నీటి సరఫరా చేసే పైపులను మరమ్మతులు చేయించి కుళాయిలను మరమ్మత్తులు చేయించి కుక్కల కళేబరాలను తీసి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేయాలని పాచిపట్టిన నేలను శుభ్రం చేయించాలని ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను క్లీన్ వేయించాలని మరలా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని మహిళలు కోరారు. లేనిపక్షంలో తామంతా మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలుపుతామని దాన్ని పునర్వినియోగంలోకి తెచ్చేంత వరకు కమిషనర్ పై ఒత్తిడి తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు అలాగే ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి మహిళల ఇబ్బందులను గుర్తించి మరుగుదొడ్లను ఆ స్థలాన్ని బాగు చేయించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వార్డులోని మహిళలు కోరారు.

## గృహప్రవేశ వేడుకల్లో ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 24,(రిపబ్లిక్ న్యూస్) :**మండలం కోటేకల్ గ్రామంలో వైసీపీ నాయకులు" జె హనుమన్న" "నూతన గృహప్రవేశం" వేడుకలో పాల్గొన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు"ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి" ఎమ్మిగనూరు నియోజకవర్గ యువ నాయకులు"ఎర్రకోట రాజీవ్ రెడ్డి" నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొని జె హనుమన్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, కోటేకల్ లక్ష్మణ, కడివేల్లా రంగస్వామి, మల్కాపురం దేవద్రాగౌడ్,పెద్దయ్య, పెద్దకోతిలి శివన్న,ఏనుగుబాల పరిమేష్ రెడ్డి, చెన్నపురం వెంకటేష్, నాగలాపురం మల్లికార్జున, రాఘవేంద్ర, బోడబండ గోవిందు,కోటెకల్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 24,(రిపబ్లిక్ న్యూస్):**
పట్టణం పాలస్టోర్ వద్ద కొన్ని డబ్బా అంగళ్లు వేసుకొని పేదలు జీవించేవారు. ఈ డబ్బా అంగళ్ళ వెనక కొంత ఖాళీ స్థలం ఉందని నాయకుల దృష్టిలో పడింది. వెంటనే ప్రస్తుతం ఉన్న డబ్బా అంగళ్లు రోడ్డును ఇరుకు చేశాయని వాటిని నాయకుడి అనుచరుల కోర్కె మేరకు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఖాళీ చేయించారు. రోడ్డు విశాలమైందని ప్రజలు సంతోషించారు. తీసివేసిన డబ్బా అంగళ్లకు ఎక్కడో మరోచోట స్థలం చూపించారు. ఇదంతా పైకి మంచిగా కనిపించినా దాదాపు 40 లక్షలు చేతులు మారాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. డబ్బా అంగళ్లు ఖాళీ చేయించిన వెంబడే డబ్బా అంగళ్ళ వెనక ఉన్న స్థలంలో నాయకులకు అనుకూలంగా ఉండేవారితో డబ్బా అంగళ్ళు నిర్మించారు. ఉన్న వారిని పొమ్మంటే పోవాలి.... వారికి నచ్చిన వారు రావాలి అనే అవినీతి ధోరణిలో ఇదంతా జరిగింది. ఇందుకు మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి సహకరించారు. మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి పై జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై రక్షణం చర్యలు తీసుకోవాలి. డబ్బా అంగళ్ళ నుండి పెద్ద వ్యాపారుల వరకు లోలోన నాయకులు నిర్ణయించిన అవినీతి టాక్స్ చెల్లించడం జరుగుతూ ఉంది. ఇందుకోసం ఎమ్మిగనూరులో ఒక "కాలకేయ బ్యాచ్" పనిచేస్తోంది. ప్రతి వ్యాపారంలోనూ ఉన్న లొసుగులు, లాభాలు లెక్కించి "కాలకేయ టాక్స్" వసూలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణ వ్యాపారులలో నిశ్శబ్ద భయం అలుముకుంది. కొత్తిమీర కట్ట.. కోడిగుడ్లు వ్యాపారాల నుండి వ్యవసాయ క్రిమి సంహారక వ్యాపారుల వరకు పరిశ్రమల కొరకు ఈ "కాలకేయ టాక్స్" కట్టడం తప్పడంలేదని వ్యాపార వర్గాలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ కి డబ్బాలు తొలగించే అధికారం వుందే గాని అనధికారికంగా రోడ్డు పక్కన కొత్త డబ్బా అంగళ్ళ అక్రమ నిర్మాణాలకు అనుమతించే అధికారం ఆయనకు లేదు. నాయకుల కోర్కె మేరకు మున్సిపల్ కమిషనర్ ఇటువంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడడం దారుణం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రక్షణం చర్యలు తీసుకొని కొత్త డబ్బా అంగళ్లను తొలగించాలి. ఈ విషయంలో జరిగిన డబ్బు లావాదేవీల పై విచారణ చేయించాలి.

# వివాహ వేడుకల్లో ఇంచార్జి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు, అక్టోబర్ ,24,(రిపబ్లిక్ న్యూస్)**
మండలంలోని బోడబండ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు శ్రీ కురువ రవికుమార్ అన్న కుమారుడు శ్రీ నవీన్ కుమార్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. స్థానికంగా సందడి చేసిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు
ఈ ఆనందదాయక వేడుకకు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు మరియు బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివనీలకంఠ హాజరయ్యారు. అదేవిధంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీరశైవ లింగాయత విభాగ అధ్యక్షులు శ్రీవై రుద్ర గౌడ్ కూడా



పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారు దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సుభిక్షమైన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షించారు.బి
లిబిఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రాజారత్నం , జిల్లా అధికార ప్రతినిధి కదిరి కోట సునీల్ కుమార్ , జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి , పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి , పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు , పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు లతా రెడ్డి గారు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు , పట్టణ కార్యదర్శి నాగరాజు గారు, 31వ వార్డు ఇన్‌చార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి గ, 29వ వార్డు ఇన్‌చార్జ్ బోయపామయ్య , నాయకులు కురువ నరసింహులు , ఇబ్రహీం , ఎల్ఐసి ప్రభాకర్ , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ , సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ తదితరులు హాజరయ్యారు.

# రైల్వే అభివృద్ధిలో ప్రజాభిప్రాయ సేకరణ కీలకం

**ప్రజల సమస్యలపై రైల్వే అధికారులతో హరీష్ బాబు చర్చ**

**అండర్ బ్రిడ్జ్ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.. రైల్వే అధికారులు హామీ**



**శ్రీ సత్యసాయి ధర్మవరం, అక్టోబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం రైల్వే శాఖ ఆధ్వర్యంలో రైల్వే సంవాద్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గాంధీనగర్, శాంతినగర్, గుట్టకిందపల్లి, ఎల్-3, ఎల్-4 కాలనీల పరిసర ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జలలో వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్-3, ఎల్-4 కాలనీలకు బ్రిడ్జ్ యాక్సెస్ నిర్మాణం, స్టేషన్ పరిధిలో కోచ్ మోడల్ రెస్టారెంట్, షాపింగ్ కాంప్లెక్స్, అలాగే 5వ ప్లాట్‌ఫారమ్ వద్ద టికెట్ బుకింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ మనోజ్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ నెలాఖరుకల్లా అండర్ బ్రిడ్జలలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలియజేశారు. అవసరమైన సాంకేతిక చర్యలు ఇప్పటికే ప్రారంభించామని హామీ ఇచ్చారు. స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో అధికారులు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సదుపాయాల విస్తరణ, అప్రోచ్ రోడ్ల మెరుగుదల, ఆర్చ్ నిర్మాణం వంటి అంశాలపై సమగ్ర వివరాలు అందించారు. అధికారులు ప్రజల సూచనలను స్వీకరించి రైల్వే స్టేషన్ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడానికి రైల్వే శాఖ కట్టుబడి ఉందని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ నరసింహనాయుడు, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ గోనుగుంట్ల సూర్యనారాయణ, రిటైర్డ్ కమర్షియల్ సూపరింటెండెంట్ మనోహర్ గుప్తా, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, డాక్టర్ నరసింహులు, డి.ఆర్.యు.సి.సి. ఎక్స్ మెంబర్ బండి రాము, కమర్షియల్ సూపర్వైజర్ ముద్దన్న, ఎలక్ట్రికల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, చీఫ్ ట్రావెలింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వ్యాక్యాలపై తీవ్రంగా స్పందించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో శుక్రవారం టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, పామిడి మరియు గుత్తి టీడీపీ ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి గుత్తిలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మాజీ ఎమ్మెల్యే కి వయసు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదు. బుద్ధి ఉంటే కులాల కుంపట్లు పెట్టరని" గుమ్మనూరు ఈశ్వర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వెంకట రామిరెడ్డి గుమ్మనూరు జయరాం పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదని ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. "మీరు కేవలం ఒకసారి మాత్రమే ఎమ్మెల్యే అయ్యారు, కానీ మా నాన్న గుమ్మనూరు జయరాం మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఐదు సంవత్సరాలపాటు మంత్రిగా సేవలందించారు. రాజకీయాలలో ఆయన మీకంటే సీనియర్" అని ఈశ్వర్ గుర్తుచేశారు.తాను ఇంతవరకు వైసీపీ నిర్వహించిన ఏ సమావేశం పైనా స్పందించలేదని, కానీ మాజీ ఎమ్మెల్యే



చేసిన అసభ్య పదజాలం కారణంగా ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. "ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే, గుమ్మనూరు రాజకీయాలంటే ఏంటో చూపిస్తాం" అని హెచ్చరించారు.వైసీపీ నేతలపై కూడా ఈశ్వర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఎవరైనా గుమ్మనూరు ఈశ్వర్ తో పెట్టుకోవచ్చా అని వైసీపీ నాయకులు అడిగి పెట్టుకోవచ్చు, నేను సిద్ధంగా ఉన్నాను. కానీ మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తే వారి లెక్కలు తేలుస్తాం" అని స్పష్టం చేశారు.తాను ఎప్పుడూ వైసీపీ రాజకీయాల్లో భాగం కాలేదని, ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ ని ఆదర్శంగా తీసుకుని టీడీపీలో పనిచేస్తున్నానని ఈశ్వర్ వెల్లడించారు. గతంలో కూడా ఒక జెడ్పీటీసీ సమావేశంలో గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం గురించి అవాంఛనీయ వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు."ఇప్పటికైనా మీరు సమావేశాలు నిర్వహించాలి అనుకొంటే మీరు మంచి సాంప్రదాయాన్ని పాటించండి. లేకపోతే మా పార్టీ, మా ఎమ్మెల్యే, మా కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీకు సినిమా చూపించడం ఖాయం" అని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "మేము రౌడీ రాజకీయాలు చేయం, కానీ ఎవరూ మా కార్యకర్తలను బలి చేయరాదు" అంటూ ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా కేశవ నాయుడు భరత్ ప్రభాకర చౌదరి సురేంద్ర నాయుడు కృష్ణారావు శ్రీనివాస్ చౌదరి బోర్వెల్ నాగరాజు రామలింగమయ్య రమేష్ రాజా చిరంజీవి బత్తల మారుతి ప్రసాద్ సాంబశివ యాదవ్ రామకృష్ణ సుంకన్న నాగరాజు గుత్తి, పామిడి పట్టణ మరియు మండల టీడీపీ నాయకులు, కూటమి ప్రతినిధులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ప్రజా ఉద్యమ కార్యక్రమ పోస్టర్‌ను ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం ఎమ్మిగనూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిశీలకులు తెర్నకల్ సురేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీమతి బుట్టా రేణుక , ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మరియు తెర్నకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజా ఆస్తులను ప్రైవేటులకు అప్పగించే దిశగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగిస్తూ, మరోవైపు రాష్ట్రంలోని ప్రజా శ్రేయస్సు అంశాలను పక్కన పెడుతోందని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం




ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, స్వాతంత్ర్యం తర్వాత 11 మెడికల్ కళాశాలలే ఉన్న రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తెచ్చి నిర్మాణాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. వాటిలో ఐదు కళాశాలలు 2023 నాటికి పూర్తి కాగా, మరికొన్ని దశలవారీగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకువెళ్లారని తెలిపారు.కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను నిలిపివేసి, ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తోంది అని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్‌లో 3 లక్షల కోట్ల రూపాయలలో కనీసం 4,800 కోట్లను ప్రజా ఆరోగ్యానికి ఖర్చు చేయలేకపోవడం దురదృష్టకరమని అన్నారు
ఈ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా, అక్టోబర్ 28న ప్రతి నియోజకవర్గంలో నిరసన ర్యాలీలు నిర్వహించి తహసీల్దార్, కార్యాలయనికి వెళ్లి మెమోరాండం సమర్పించనున్నట్టు బుట్టా రేణుక తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న ఉసురు తీసేలా వరుస తుఫాన్లు

**వేల ఎకరాల్లో వరి పైరు నేలమట్టం**

**కంకి దశలోనే వర్షార్పణం**

**ఆందోళనలో అన్నదాతలు**

**ఇప్పటికే దెబ్బతిన్న మొక్కజొన్న, సోయాబీన్**

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకలు**





**బండి ఆత్మకూరు, అక్టోబర్ 24,( రిపబ్లిక్ న్యూస్):-** పంట పండించేందుకు రైతన్న పడే కష్టం అంతా.. ఇంతా.. కాదు.వరదలు, భారీ వర్షాలు, దోమపోటు వంటి రకరకాల తెగుళ్లతో పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతన్న.. ఉసురు తీసేలా వరుస తుఫాన్లు వెంటాడుతున్నాయి. రోజుల తరబడి భారీ వర్షాలు కురుస్తుండడంతో ఇప్పటికే మొక్కజొన్న సోయాబీన్ ఫైర్ లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే వేల ఎకరాల్లో వరి పైరు నేలమట్టమయింది. తాను అప్పుల ఊపిలోకి కూరుకుపోయినప్పటికీ అందరికీ అన్నం పెట్టే రైతన్నలను వరుస తుఫాన్లు వెంటాడుతు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రేయనకా ..పగలనక పొలంలో స్వేదం చిందించి పండించే పంట చేతికి రాక రైతన్నలను కోలుకోలేని దెబ్బతీసింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి పైరు నేల మట్టమయింది.కంకి దశలోనే వరి నేలమట్టం కావడంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదనీ ఆందోళన చెందుతున్నారు. బండి ఆత్మకూరు, పార్నపల్లి, సంత జూటూరు, భోజనం, ఈర్నపాడు, వెంగళరెడ్డిపేట, పెద్దదేవలాపురం, పరమటూరు, కడమల కాలువ ఇలా ప్రతి గ్రామంలో సుమారు 5 వేల ఎకరాలకు పైగా వరి పైరు నేలమట్టమయింది. కంకి దశలో ఉన్న వరి పైరు గింజ తయారు కావడానికి సుమారు 25 రోజుల పైనే సమయం పడుతుంది. అయితే వరి నేల వాలడంతో పొట్టలోకి నీరు చేరి గింజ తయారు కాకుండానే తాలు గింజగా మారుతుంది. దీనికి తోడు నేలమట్టమైన వరి పైరు తౌనాలను పైకి కట్టేందుకు అదనంగా వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అయినప్పటికీ పైరు కంకి దశలో ఉండడం వల్ల పంట చేతికి వస్తుందో రాదోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతన్నలు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీరక, పంట చేతికి అందక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఒక ఎకరాకు కనీసం రూ 35వేల నుంచి రూ 40 వేల వరకు ఖర్చు చేసి రైతన్నలు ఫైర్లు కాపాడుకుంటూ వచ్చారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణం. పైన తెలిపిన ఖర్చుతోపాటు ఒక ఎకరాకు సుమారు 15 బస్తాల నుంచి 17 బస్తాల వరకు ధాన్యంను భూ యజమానికి కౌలు కింద చెల్లించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఏమి చేయాలో పాలు పోక రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించాలని మండల రైతాంగం కోరుతోంది.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

**-జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

**శారద విద్యాపీఠంలో నిర్వహణ**

**"ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అంశంపై వ్యాసరచన,వక్తృత్వపు పోటీలు**

**కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం**

**ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్యసమితి కృషి విశిష్టమైనది: డాక్టర్ రవి కృష్ణ.**



ఐక్యరాజ్యసమితి దినోత్సవ వ్యాసరచన, వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ రవికృష్ణ.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**
శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శారదా విద్యాపీఠం పాఠశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, పాఠశాల కమిటీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచాన్ని యుద్ధాల బారి నుండి తప్పించి, శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిందని, వివిధ విభాగాల ద్వారా ప్రపంచ ప్రజల సమగ్ర అభివృద్ధికి,ఆరోగ్య రక్షణకు,బాలల సంరక్షణకు,మానవ హక్కుల పరిరక్షణకు,దేశాల మధ్య సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి చేసిన కృషి విశిష్టమైనదన్నారు.

ఈ సందర్భంగా "ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అన్న అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీల విజేతలకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, పాఠశాల కమిటీ ప్రతినిధులు చెన్నకేశవులు, వసుంధర, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:**

వ్యాసరచన పోటీలో మీనాక్షి,చందు,జగదీష్ వరసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించగా,గౌరీ, మహమ్మద్ స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు. వక్తృత్వపు పోటీలో తరుణ్,శశాంక్,అష్రఫ్ వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, స్పెషల్ జూరి బహుమతులు అఫాన్, మానస అందుకున్నారు.

# నిర్లక్ష్యపు నీడలో

## వేలాడుతున్న విద్యుత్ తీగలు





**రామసముద్రం(రిపబ్లిక్ న్యూస్)**
రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ హరిజనవాడలో విద్యుత్ వైర్లు కింద కు వేలాడుతూ నిర్లక్ష్యపు నీడలో ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.అక్కడ పద్మవ్యూహాన్ని తలపించేలా విద్యుత్ తీగలు ఒక వైపు,పక్కకు ఒరిగిపోయిన కరెంటు స్తంభం మరో వైపు,కేవలం 10 అడుగుల ఎ త్తులో వేలాడుతున్న తీగలు వారిని భయ పెడుతున్నాయి.ఎప్పుడు ఏ వైరు తెగి రోడ్డు మీద పడుతుందో,ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనలో ఆ ప్రాంత వాసులు నిత్యం గడుపుతున్నారు.వర్షం పడిన ప్రతిసారి విద్యుత్ తీగలు గాలికి ఊగుతూ విద్యుత్ సరఫరా అవుతుందేమో అని ప్రాథమిక పాఠశాల దగ్గర ఉద్దీత్ వైర్లు క్రిందకి వేలాడుతూ ఉన్నాయి. అలాగే వర్షపు నీరు పాఠశాలలోనికి చేరి విద్యార్థులు అవస్థ పడుతున్నారు.వారి యొక్క తల్లిదండ్రులు స్కూళ్లకు పంపించడానికి నిరాకరిస్తున్నారు.ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యమపాశాలుగా మారిన విద్యుత్ వైర్లను మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రికి వెంటనే క్షమాపణ చెప్పాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ %MLA% గాధరి కిశోర్ తెలంగాణ రాష్ట్ర %Sc,St% మైనారిటీ వికలాంగుల, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని ధర్మారం మండల దళిత కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ నిన్ను తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు 51 వేల పైచిలుకు ఓట్లతో ఓడించిన నీకు సిగ్గు లేదు, నీ నీచమైన బూతు మాటలు మానుకోవాలి నీవు ఒక ఇసుక దొంగ వి నీకు మాట్లాడే నైతిక విలువలు లేని వానీవి నీవు వెంటనే మంత్రి కి క్షమాపణ చెప్పకుంటే నిన్ను ఈ రాష్ట్రంలో తిరగనియ్యం నిన్ను బొంద పెడతాం అని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నాయకులు తెలియజేశారు నీ పార్టీ లో దొంగల గురించి దోపిడి దారుల గురించి మాట్లాడు, లాభాలలో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన నీ పార్టీ నాయకులు నీచులు వారి గురించి మాట్లాడు %దీ=వా% పార్టీ వాళ్ళకి సిగ్గు నీతి నిజాయితీ లేదు, కాళేశ్వరం ప్రాజెక్టు పై లక్షల కోట్లు అప్పు చేసి ప్రజా ధనాన్ని దోచుకొని లక్ష కోట్లు తిన్న నీ మాజీ ముఖ్యమంత్రి నీ తిట్టు నీకు దమ్ముంటే, దోపిడి దారుల ఎవరో మోసగాళ్ళు ఎవరో గాడిద కిషోర్ నీ కళ్లు మనస్సు తెరిచి చూడు కబర్దర్ బిడ్డ మా మంత్రి నీ ఇకపై ఏమైనా అంటే నీ నాలుక చీరుతం బిడ్డ గాడిద కిషోర్ అని హేచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం జనగామ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడ తిరుపతి కాల్వల సతీష్ కుమార్ ఇరుగురాల మహేష్ తదితరులు పాల్గొన్నారుచొప్పదండి మల్లేశం ఎదుల్ల అంజయ్య కాంపెల్లి పోచయనేరువట్ల మల్లయ్య బెక్కెం అశోక్ కొత్తూరు మల్లేష్ జేరిపోతుల శ్రీకాంత్ బెక్కెం రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# భూములు ఇచ్చిన రైతుల

## త్యాగాలకు సార్ధకత కలిగించండి.

**రాయలసీమ ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరందించండి.**

**రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):**
భూసేకరణకు సార్ధకత కలిగించండి..రాయలసీమ ప్రాజెక్టుల ఆయకట్టుకు నీరు అందించండి అన్న నినాదంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక భాగస్వామ్యంతో శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నందు బహిరంగసభ జరిగింది. ఈ బహిరంగసభకు ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నాయకులు, ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచి ప్రజా, రైతుసంఘాలు, రైతు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బహిరంగసభకు అద్యక్షత వహించిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..శ్రీశైలం నిర్మాణానికి 60 వేల ఎకరాలు త్యాగం చేశాం. మా ఊళ్లు, మా భూములు, మా జీవితాలు నీట మునిగాయి. గుండెల నిండా బాధను దిగమింగుకుని, 'మా బిడ్డలకైనా నీరు దక్కుతుంది' అని ఆశపడ్డాం.కానీ... ఏం జరిగింది..?

శ్రీశైలం గేట్లు ఎత్తితే ఒక్క చుక్క నీరు కూడా మా రాయలసీమకు రాదు. చరిత్రలోనే ఇంతకంటే పెద్ద అన్యాయం ఉంటుందా? అని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.శ్రీశైలం ప్రాజెక్టు వలన రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతాం అని నాలుగు దశాబ్దాల కిందట పాలకులు హామీ ఇచ్చినా నేటికీ ఏ ప్రభుత్వం కూడా ఆ దిశగా కార్యాచరణ చేపట్టలేదని విమర్శించారు. ఇది రాయలసీమ ప్రజలకుదశాబ్దాల నిరీక్షణ... తీరని ఆశగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. %హా=దీజ, ఎచీూా, +చీూా%, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు మొదలుపెట్టారు.మా ప్రాణంగా చూసుకున్న 3 లక్షల ఎకరాల భూమిని మళ్ళీ ప్రాజెక్టుల కోసం మళ్లీ ఇచ్చాం. 80-90% పనులు పూర్తయ్యాయి... కానీ ఆగిపోయాయి!14 లక్షల ఎకరాలకు నీరు దక్కాల్సిన చోట... కాలువల ద్వారా నేరుగా నీరు అందుతున్నది కేవలం 2 లక్షల ఎకరాలకే.మరో రెండు లక్షల ఎకరాలకు మోటార్లు పెట్టి, అప్పులు చేసి, ఎకరాకు రూ. 20-40 వేలు ఖర్చు చేసి... గుండె ఆగినంత పనిగా నీళ్లు ఎత్తిపోసుకుంటున్నాం.మిగిలిన రైతులేమో ఆకాశం వైపు చూస్తూ... కన్నీరు కారుస్తూ... మానసిక వేదనతో కుమిలిపోతున్నాం. రైతుల కష్టం పాలకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.రాయలసీమలో పూర్తవ్వాల్సిన 10-20% పనులను పూర్తి చేయని ప్రభుత్వం మళ్లీ కొత్తగా భూసేకరణలకు ప్రణాళికలు రచిస్తోందనీ, పోతిరెడ్డిపాడు నుంచి మాకు రావాల్సిన నీటిని... నిప్పుల వాగు, గాలేరు, కుందూ నదుల మార్గంగా సముద్రంలోకి తరలించే కుట్ర జరుగుతోంది...ఇది మా నీటిపై ద్రోహం తలపెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాకు కావాల్సింది బిచ్చం కాదు..మాకు చట్టబద్దంగా సంక్రమించిన హక్కులను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టు పనులను, పంట కాలువల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలి...శ్రీశైలం ప్రాజెక్టులో రాయలసీమకు బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన హక్కులను అమలుపరచాలనీ, నిప్పుల వాగు, గాలేరు, కుందూ నది విస్తరణ పనులను వెంటనే ఆపాలి, రాజోలి, జోలదోరాశి రిజర్వాయర్ల కోసం భూములు ఇచ్చిన రైతులకు తక్షణమే పరిహారం విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక కన్వీనర్ మహాదేవ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ని అమ్మకాలప్రదేశ్ గా పాలకులు మార్చారని ఇది భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ అంధకార దిశగా మారే ప్రమాదం పొంచివుందని ఆందోళన వ్యక్తం చేశారు.పోలవరం నుంచి లాగేశారు...ఇప్పుడు సొమ్ములు సంపాదించడానికి బనకచర్లను తెరపైకి తీసుకొచ్చారు.. ఇది ప్రజల కోసం కాదు...నాయకుల జోబులు నింపడానికే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.హంద్రీనీవాలో భాగమైన పందికోన రిజర్వాయర్ కింద ఆయకట్టు కాలువలకు రెండు వందల కోట్లను విడుదల చేయడానికి మనసొప్పని ప్రభుత్వం ఎనభైవేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల ను చేపట్టడం ఇది ప్రజల కోసం కాదనీ కేవలం ప్రభుత్వ పెద్దల కోసమేనని దుయ్యబట్టారు. రాయలసీమ సమాజానికి ఆంధ్ర ఉద్యమాల వేదిక సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తోందని అన్నారు.ఈ బహిరంగసభలో గన్నవరం విమానాశ్రయ బాధిత సంఘం నాయకురాలు వేదవతి, రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.రమణయ్య, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు హరిక్రిష్ణ, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి, అనంతపురం జలసాధన సమితి నాయకులు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# కర్నూలు జిల్లాలో బస్సు దహనం ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.

**పాములపాడు అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఉలిందకొండ బస్సు దుర్ఘటనలో చనిపోయిన వారికి నివాళులు, క్షతగ్రాంతులకు(గాయపడిన వారికి), బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు సింగపూర్ నుండి మీడియాతో మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడానికే మాటలు రావడం లేదని అన్నారు. కర్నూలు జిల్లాలో, ఘోర బస్సు అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరుకు దగ్గరలో ఉలిందకొండ దగ్గర జాతీయ రహదారి 44పై అగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగిందన్నారు. అగ్నిప్రమాదానికి బస్సులోనే పలువురు సజీవదహనం అయ్యారన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 39 మంది వరకు ఉన్నట్లు సమాచారం. 12 మంది వరకు స్వల్ప గాయాలతో బయటపడినట్లు, 24 మందికి పైగా దుర్మరణం చందారన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఈ బస్సు కర్నూలు నగర శివారులో ఉలిందకొండ సమీపంలోకి రాగానే వెనక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టిందన్నారు. ఆ బైకు బస్సు కిందికి వెళ్లి ఇంధన ట్యాంకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి బస్సు అంతా మంటలు వ్యాప్తిచెందాయన్నారు. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకొని, చనిపోవడం దుఃఖించవలసిన విషయం అన్నారు.



పోలీసులకు సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఏ.సిరి, పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారన్నారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారన్నారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయిందన్నారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు.ద

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చాలా బాధాకరం**

కర్నూలు బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారన్నారు. నెల్లూరు (జిల్లా), వింజమూరు మండలంలోని, గోళ్లవారిపల్లికి చెందిన గోళ్ల రమేశ్ (35), భార్య అనూష (32), కుమారుడు యశ్వంత్ (8), కూతురు మన్విత (6) మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అటు బస్సు ఢీకొట్టడంతో పల్సర్ బైకుపై వెళ్తున్న వ్యక్తి కూడా చనిపోయాడన్నారు. అతడు కర్నూలు జిల్లా ప్రజానగర్ కు చెందిన శంకర్ గా గుర్తించారన్నారు. మొత్తం ఈ ప్రమాదంలో 24 మంది చనిపోయినట్లు సమాచారం ఉందన్నారు.

కర్నూలు బస్సు ప్రమాదం ప్రయాణికుల పూర్తి జాబితా ఇదే అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), ఎం.జి.రామారెడ్డి (50), ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారన్నారు.

క్షాగా, బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో జయసూర్య, రామిరెడ్డి, అకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేశ్, సుబ్రమణ్యం ఉన్నారన్నారు. అయితే, ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి, డిఎన్ఏ టెస్టులు చేసిన తర్వాత, పూర్తి మృతుల వివరాలు బయటకు వస్తాయన్నారు.ఆ హృదయవిషాదకరమైన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఫ్యామిలీ అందరికీ మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. బాదిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, అండగా ఉండాలని అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు కోరారు.

# ఆదివాసి జాతి అభివృద్ధి చెందాలంటే అమ్మ తనంతోనే మొదలు కావాలి

## - రాష్ట్ర ఆదివాసి తోటి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురుషాంగ వేణు

**రాయికల్ పట్టణం,**
**అక్టోబర్ 24, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆదివాసి జాతి అభివృద్ధి చెందాలంటే అమ్మతనంతోనే మొదలు కావాలి అని తోటి రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కురుశంగ వేను అన్నారు
మెదక్ జిల్లా ఆదివాసి మహిళ తోటి జాతి జిల్లా కన్వీనర్ కో కన్వీనర్లుగా ఆత్రం రాణి జ్యోతిల ఎన్నిక ఆదివాసి తోటి జాతి మహిళా హక్కుల సాధనలో భాగంగా ఆదివాసి మహిళలు సమైక్యమై వారి యొక్క హక్కులను సాధించిన దిశగా సాగాలంటే సంఘాలుగా ఎదగాలని మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివాసి తోటి జాతి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మాత్రం కమల్ మనోహర్ అన్నారు తోటి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన మహిళ కన్వీనర్లను ఈ సందర్భంగా వారు అభినందించారు



కురుసెంగ వేణు మాట్లాడుతూ ఆదివాసి జాతి అభివృద్ధి చెందాలంటే అమ్మతనంలో నుండి ఆలోచన పుట్టాలని కమ్మనైన అమ్మ ప్రేమతో పాటు తమ జాతి విద్యలకు సంస్కృతి సాంప్రదాయాలు చదువులు అందించాలని తపన మొదటగా స్త్రీ



మూర్తులలో రావాలని ఆనందం మహిళలు సంయుక్తంగా నడుము కట్టి తమ హక్కుల కై సమ్మక్క సారక్కలను ఆదర్శవంతంగా తీసుకొని ఉద్యమించాలని అలాంటప్పుడే భారత రాజ్యాంగంలో ఆదివాసి దళితులకు కల్పించబడిన హక్కులు అమలు అవుతాయని ఈ దిశగా మహిళలు ఒక దాటిపై వచ్చి సమన్వయంగా ఏర్పడి సంఘంగా భావ్య ప్రపంచంలో ముందుకు సాగినప్పుడే అసలైన హక్కులు అమలవుతాయి అని ముఖ్యంగా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా కేటాయిస్తున్న పీవీటి జిల్లా నిధులు మహిళలు సాధిస్తారని ఆ దిశగా ఈ తమరు ప్రయత్నించాలని ఈ సమాజంలో ప్రతిదీ మహిళల పేరు వస్తున్నాయని ఒక కుటుంబం అప్రమత్తంగా ఉండి సమాజంలో గౌరవం సాధించినప్పుడే ఆ కులం కూడా అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా మహిళలంతా ప్రయత్నించాలని తమ హక్కులకే నడుము కట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంబంధిత మహిళా నాయకురాలను ఆదివాసి తోటి రాష్ట్ర కమిటీ నాయకులు సన్మానించారు

# ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి**

**పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి, రైతులకు ఇబ్బంది లేకుండా చూడలి**

**- అధికారుల సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు**

**అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24( పబ్లిక్ న్యూస్)**
శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరపర, స్త్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.
నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. రామాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు . కొత్తపల్లి బ్రిడ్జి, శంకరంపేట్.. మెదక్ రోడ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. దూప్ సింగ్ తండా ఏడుపాయల రోడ్డు, ఏడుపాయల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పాపన్నపేట్ ,కొత్తపల్లి కాలువల మరమ్మతులు చేయాలని రాయినపల్లి, కొంటూరులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు వాహనాలు సిద్ధం చేశామని, హమాలి కూడా పూర్తి అందుబాటులో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో అపరిశుభ్రం, వీధి దీపాలు వెలగడం లేదని సమస్య ఉందని ఫిర్యాదులు వచ్చాయని, పంచాయతీ అధికారిని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ ,పట్టణ ప్రాంతాల్లో నిరంతరం పాగింగ్ జరగాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాలుష్య నివారణ చేయాలన్నారు. ప్రజలకు కాలుష్యం ఇబ్బంది ఉంటే ఎంత పెద్ద వారినైనా వదలకుండా ప్రజల గురించి నేను పోరాడుతానని ఉద్ఘాటించారు. అసలైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. కొన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కరెంటు తీగలు వేలాడుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయని దాని



విద్యుత్ అధికారులు సరి చేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.పాత పనులు త్వరగా పూర్తి చేసి,నూతన పనులు ఎమైన ఉంటే ప్రణాళికలు చేసి పంపాలన్నారు. అధికారులు పంపిన ప్రణాళికలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రమేష్ మెదక్ జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారిగా అదనపు బాధ్యతలు

## కలెక్టర్కు మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24( రిపబ్లిక్ న్యూస్)**జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూప్రాన్ లో ఫిసికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న జి.రమేష్ తేది: 23-10-2025 రోజున జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా అదనపు భాద్యతలు స్వీకరించడం జరిగినది. అనంతరం జిల్లా విద్యాదికారి శ్రీ. డి. రాధకిషన్ ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన్ మూర్తి, %AMO% తో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.




# రామకుప్పం మండలంలో చురుగ్గా పాల్గొంటున్న వైయస్సార్ కార్యకర్తలుమండల కమిటీలు నియమిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భరత్



**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 24:**
ఈ రోజు రామకుప్పం మండలం కొంగన పల్లె గ్రామ పంచాయతీ %YSRCP% గ్రామ కమిటి అధ్యక్షులుగా అరవింద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా ఎన్ గోవర్ధన్ రెడ్డి యూత్ అధ్యక్షులుగా ఆర్ పవన్ కుమార్, సోషియల్ మీడియా కన్వీనర్ గా ఎస్ నాగరాజు చెల్దిగాని పల్లె అధ్యక్షులుగా ఆర్ రాజా రెడ్డి ప్రధాన కార్యదర్శి గా కె ఎం నారాయణప్ప యూత్ అధ్యక్షులుగా టి సుబ్రమణి డిజిటల్ కన్వీనర్ గా పి వి రమేష్, రాజుపేట అధ్యక్షులు గా మీ నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి గా ఆర్ రామచంద్ర యూత్ అధ్యక్షులుగా ఎం ముఖేష్ , డిజిటల్ కన్వీనర్ గా ఎన్ రాజేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు



# వైద్యులు సమయపాలన పాటించాలి

## ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి

**పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24( రిపబ్లిక్ న్యూస్)**వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో ఉన్న పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ నీటికి అంతరాయం

## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24( రిపబ్లిక్ న్యూస్ )**
హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట పంపింగ్ స్టేషను ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి మాట్లాడుతూ హవేలీ ఘన్‌పూర్ మండలంలోని 32 గ్రామాలకు, అలాగే మేడక్ మండలంలోని 2 గ్రామాలకు జక్కనపేట్ ఐపీఎస్ (ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్) నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని . అయితే,



జక్కనపేట్ పంపింగ్ స్టేషన్‌లోని రెండు పంపులు పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం 3 నుండి 4 రోజులు పంపింగ్ నిలిపివేయడం జరిగింది. మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ రజిత, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్న గ్రామంలో సీడ్ క్రాఫ్ జెనెటిక్ వారి జమిందార్ బిజీ టు పత్తి రకం పై క్షేత్ర ప్రదర్శన .

**పొన్న 24 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం పోన్న ఎక్స్ రోడ్ వద్ద బగునూరే.మాధవ్ పటేల్ పత్తి చేనులో సీడ్ క్రాఫ్ జెనెటిక్ వారి జమిందార్ బిజి టు పత్తి రకం విత్తనం యొక్క పత్తి బిటి విత్తనం ద్వారా రైతుకు లాభాల బాట పట్టారు. కాబట్టి రైతు సోదరులు సీడ్ క్రాఫ్ట్ జెనెటిక్ వారి జమిందార్ బీటి2 పత్తి రకం క్షేత్ర ప్రదర్శన జమిందార్ పత్తి విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు పలు సూచనలు మరియు విత్తనం యొక్క ఎదుగుదల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంలో జమీందారు పత్తి విత్తనాలు వేసిన రైతు బగునూరే. మాధవ్ పటేల్ చేనులో పొన్న మరియు ఇతర గ్రామాల నుండి వచ్చిన రైతులు జమీందారు పత్తి విత్తనాల అడిగి తెలుసుకున్నారు.



# నేడు నాగుల చవితి

## పుట్టలో పాలు పోసి పాములను పూజించడం ఆచారం



**రాయికల్ పట్టణం, అక్టోబర్24,( రిపబ్లిక్ న్యూస్)**
నాగుల చవితికి నాగేంద్ర !
నీకు పొట్ట నిండా పాలు పోసేము తండ్రి...
అర్ధ రాత్రివేళ అపరాత్రివేళ
పాపమే యెఱగని పసిపిల్లలు పసులు తిరిగేరు వారిని
రోషాన కాటేయ బోకు !

అంటూ, హిందూ సాంప్రదాయంలో దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్ధి నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోసి వేడుకలు నిర్వహిస్తారు.
శనివారం నాగుల పంచమి సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ నాగుల చవితి విశిష్టతను వివరించారు.
కార్తీక మాసం లో వచ్చే"నాగులచవితి"నాడు హిందూ మహిళలు బాలికలు నాగ దేవతను పూజించి , పుట్టలో పాలు పోస్తారు. నాగుల చవితి రోజున నాగ దేవతను పూజించిన వారికి , సంవత్సరం పొడుగునా ఏ సమస్యలూ లేకుండా , అన్నీ సవ్యంగా నెరవేరుతాయని , పరిస్థితులు అనుకూలిస్తాయని, నాగదోషం తొలగిపోతుందని హిందువులు విశ్వసిస్తారని చెరుకు మహేశ్వర శర్మ పేర్కొన్నారు
చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు , రాయి - రప్ప , చెట్టు - చేమ , వాగు - వరద , నీరు - నిప్పు , అన్నిటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది . హిందువుల దృష్టిలో పాము కుడా పరమాత్మ స్వరూపమే . వేయి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తి కి పాన్పు. వాసుకి పరమేశ్వరుడి కంఠాభరణం. వినాయకుడు నాగ యజ్ఞోప వీతుడని చెరుకు మహేశ్వర శర్మ చెప్పారు. పురాణాల ప్రకారం కశ్యప ప్రజాపతికి , కద్రువ దంపతులకు అనంతుడు , తక్షకుడు , వాసుకి , ననినాగుడు , శంఖుడు , కర్కోటకుడు , ఉగ్రకుడు పిందారకుడు , హహుషుడు , ఐరావతుడు మొదలగు వారు జన్మించి కనబడిన వారినల్లా కాటు వేస్తూ భయభ్రాంతులను చేయసాగారు. దాంతో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపానికి గురై వారంతా నశిస్తారని శపించాడు. అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు వినమ్రులై మమ్మల్ని మీరే సృష్టించి మాకీ విధంగా శాపమివ్వడం న్యాయమా అని వేడుకున్నారు .
విషయుక్తం గా పుట్టినంత మాత్రాన అందర్నీ కాటువేసి ప్రాణికోటిని నశింప జేయడం తప్పు కదా ' నిష్కారణం గా ఏ ప్రాణినీ హింసించరాదు. గరుడ మంత్రం చదివే వారిని , ఔషధమని సమేతులను తప్పించుకు తిరగండి. దేవతా విహంగ గణాలకు , జ్ఞాతులైన మీరు మీమీ స్థాన గౌరవాలను నిలిపుకోండి . వాయుభక్షకులై సాదుజీవులు గా మారండి. మీ నాగులంతా అతల వితల పాతాళ లలో నివాసం చేయండి"లి అని బ్రహ్మ శాసించగా వారంతా ఆయన ఆజ్ఞను శిరసావహించారు.
దాంతో దేవతలంతా నాగులను ప్రశంసించారు. భూలోక వాసులంతా ప్రార్ధనలు చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపన్నమయిన నాగజాతికి కృతజ్ఞతాపూర్వకం గా నాగుల జన్మదినమైన నాగుల చవితి రోజున వారిని పూజచేయడం మొదలు పెట్టారని



చెరుకు మహేశ్వర శర్మ వివరించారు
వైదిక కాలం నుండి కార్తీక మాసంలో నాల్గవ రోజు నాగులచవితి ఉత్సవాలు జరుపుకునే సంప్రదాయం భారత దేశమంతా ఉంది. పుట్టలో ఆవుపాలు , వడపప్పు , చలిమిడి , అరటిపండ్లు , కోడి గ్రుడ్లు జారవిడిచి నైవేద్యం గా సమర్పిస్తారని ఆయన అన్నారు. పూర్వకాలంలో
పార్వతీ దేవికి పరమేశ్వరుడు చెప్పినట్లు గా పురాణాలలో నాగుల చవితి ప్రాముఖ్యత ను తెలిపారు. కార్తీక మాస శుక్లపక్ష చవితినాడు నాగారాధన చేయడం అత్యంత శ్రేష్టమైనది. ఈ నాగుల చవితి నాడు ద్వారానికి ఇరువైపులా సర్ప చిత్రాలను గోమయంతో రాసి పూజ చేయడం ఎంతో శుభప్రదం. చతుర్ధి రోజున ఉపవాస వ్రతాన్ని ఆచరించి బంగారం వెండి , కర్రతోగానీ , లేదా మట్టితోగానీ వారి వారి శక్త్యానుసారం భక్తి భావము తో ఐదు పడగల పాము ప్రతిమను చేయించాలి. లేదంటే పసుపు , చందనంతోగానీ ఏడు తలల పాము చిత్ర పటములు గీచి ఆ రూపాలకు జాజి , సంపెంగ , సన్నజాజి ,మల్లె,గన్నేరు తదితర పుష్పాలతో పూజించాలి. పాయసము , పాలు నివేదన చేయాలని అన్నారు
ఈ రోజున సూర్యోదయానికి ముందేలేచి శుచిగా స్నానమాచరించి , ఇంటిని శుభ్రం చేసుకోవాలి.
ఇంటి గడప , పూజగదిని పసుపు , కుంకుమలు , పుష్పాలతో అలంకరించుకోవాలి. నాగదేవత ప్రతిమకు నేతితోనూ , పాలతోనూ అభిషేకం చేయించి పెరుగును నైవేద్యంగా పెట్టాలి. పూజ అయ్యాక ఉత్తముడైన బ్రాహ్మణులకు తాంబూలం , పానకం, వడపప్పులతో సహా నాగప్రతిమను దానంగా ఇవ్వాలి. నాగుల చవితి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేయాలి. ఈ విధంగా చేసిన వారికి నాగరాజులు అనుగ్రహిస్తారని పాపాల నుంచి విముక్తి లభించడం , సర్ప భయం తొలగిపోవడం వంటివి జరుగుతాయని
పురాణాలు శాస్త్రాలు పేర్కొంటున్నాయి.
పాములను పూజించడం వెనుక సామాజిక మైన హితవు ఉన్నది . యోగాలో కూడా ఇవి ఎంతో ముఖ్యమైన భూమిక పోషిస్తున్నాయి., పాము 'కుండలినికి' సంకేతం. స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు. ఇంకో అంశం ఏమిటంటే పాము జీవ పరిణామ క్రమంలో చాలా ముఖ్యమయిన మలుపు. 'శక్తి' పరంగా పాము విశిష్ట స్థానంలో ఉంటుంది. పాములు కొన్ని రకాల శక్తులకు ఎంతో స్పందిస్తాయి.
స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు. హిందూ సంస్కృతిలో పాముని చంపడం పాపంగా భావిస్తారు. పాముని చంపినా , పాము మృతదేహాన్ని చూసిన దానికి అంతిమ సంస్కారం చేయడం ఆనవాయితీ.
కాలసర్ప దోషం ఉన్నవారు , ప్రత్యేకంగా నాగుల చవితి రోజున నాగ దేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు.
హిందూ పురాణాలలో నాగుల చవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగుల చవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం.
నాగుల చవితి నాడు పుట్టలో పాలు పోసి పూజలు చేయడం వలన దోష నివారణ జరిగి , సుఖసంతోషాలు అనుభూతికి వస్తాయని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు.

## పోలీస్ ఓపెన్ హౌస్ దినోత్సవం వేడుకలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు






**రాయికల్ పట్టణం,అక్టోబర్ 24, ( రిపబ్లిక్ న్యూస్)**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పోలీసు శాఖ పనితీరును దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. ఇందులో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జగిత్యాల్ జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ సందర్శించి వివిధ రకాల విషయాలు తెలుసుకున్నారుపోలీస్ ఓపెన్ హౌస్ విశేషాలు వివరిస్తున్న రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సుధీర్ రావు పోలీసు విభాగాలు పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ వంటి వాటిపై అవగాహన కల్పించరు. సైబర్ నేరాల నివారణ: సైబర్ మోసాలు, ఇతర ఆన్‌లైన్ నేరాల గురించి తెలియజేసారు. పోలీసుల నిఘా వ్యవస్థ నేరస్తులను పట్టుకొనే విధానం మరియు ఉపయోగించే టెక్నాలజీ నగరంలో సీసీ కెమెరాలు పనితీరు పర్యవేక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సుధీర్ రావు ఏఎస్ఐ దేవేందర్ పోలీసు ఇతర సిబ్బంది పాఠశాల విద్యార్థులు కరెస్పాండెంట్ తిరుపతిరావు ప్రిన్సిపల్ వేణుగోపాల్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జగిత్యాల రాయికల్ కొత్తపేట బస్సును పునరుద్దేస్తానాని మాట తప్పిన జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన -?

### - రాయికల్ మునిసిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు డాక్టర్ మహేందర్ బాబు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 24, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టనానికి నైట్ హాల్ట్ బస్సు కొత్తపేటను తిరిగి పునరుద్ధరించండి అని రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ మహేందర్ బాబు సిహెచ్ కవిత అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్టీసీ డిపో జగిత్యాలకు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గతంలో 1974 నుండి జగిత్యాల రాయికల్ కొత్తపేట బస్సు నదుస్తు%శీ%దేదని అట్టి బస్సులో కరోనా నుండి బంద్ చేయడం పట్ల రాయికాల్ ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది రాయికల్ హైదరాబాద్ బస్సు కూడా లేదు ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి రాయికాల్ రావాలంటే జగిత్యాల నుండి రావాల్సిన వస్తుంది తీరా సమయానికి 7:30 దాటితే బస్సు ఉండడం లేదు ఈ విషయమై జగిత్యాల డిఎం కల్పన మాత్రం దసరా తర్వాత బస్సులు పునరుద్ధరిస్తానని వార్త లోకం ప్రతినిధి గట్టు లక్ష్మినర్సయ్య తో మాట్లాడుతూ తప్పనిసరిగా బస్సును ప్రారంభిస్తానని ఇంతవరకు ప్రార%శీ%బిచకపోవడం విచాకారణమని లేని యెడల జగిత్యాల బస్టాండ్ డిపో ముందు ధర్నా చేస్తామని మహేందర్ బాబు అన్నారు ఈ కార్యక్రమములో రాయికల్ ప్రముఖ వ్యాపారవేత్త చింత శివకుమార్ వాస్తు బ్రహ్మ మొర హన్మాండ్లు అలేఖ్య బూళ్ల గంగరాజ%శీ% ఎలిగేటి రమేష్ పాల్గొన్నారు

## మక్కల కొనుగోలు పరిమితిని సడలించాలి



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 24, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ మార్కెట్ యార్డులోని రైతులు దాన్యం నిల్వచేసే ప్రాంతంలో చదును చేయకపోవడంతో వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో టార్పలిన్ కవర్ చినిగి ధాన్యం నేల పాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు మక్కల కొనుగోలు పరిమితిని సడలించాలని రాయికల్ మున్సిపల్ కౌన్సిలర్ మాజీ రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు మక్కల కొనుగోలు ఎకరానికి 18 క్వింటలుకు పరిమితిని సడలించి 30 కింటల్ల వరకు కొనుగోలు చేయాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు ఈ మేరకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు మక్కలు పండిస్తారు కానీ రాష్ట్ర ప్రభుత్వం మార్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించారు ఇలాంటి ఆంక్షలు వలన రైతులు మక్కలను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున రైతులు పండించిన మక్కలను ఎకరానికి 30 కింటల్ల వరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, బోడగం రాజు,బోడగం రాము,నీలి రాములు,కిరణ్ రెడ్డి,నరేష్,నవీన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇదిలా ఉండగా రైతులు పండించిన మక్కలను ప్రతి గింజలు మార్కెట్ ద్వారా కొనాలని రైతు నాయకులు రాయికల్ మాజీ సర్పంచ్ ఏద్దండి భూమారెడ్డి సూరకంటి రాజ రెడ్డి గడ్డం గంగా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

## నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీనివిజయవంతం చేయండిలి

### సంగారెడ్డి,MRPS జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ



**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడికి నిరసనగా లక్షలాది మందితో నిరసన ర్యాలీని విజయవంతం చేయండి.చలో హైదరాబాద్ నవంబర్ 1 తారీకున జరగబోయే భారీ బహిరంగ ర్యాలీ విజయవంతం చేయడంలో భాగంగా పటాన్చెరువు నియోజకవర్గ %వీ=ూా, మీూా% అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం పొట్టోల్ల వెంకటేశం మాదిగ %మీూా% రాష్ట్ర సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైసగళ్ళ భూచెంద్ర మాదిగ %వీ=ూా% జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి గారిపై జరిగిన దాడి రాజ్యాంగం పైన, న్యాయవ్యవస్థ పైన, దళితుల ఆత్మగౌరవం అస్తిత్వం పైన జరిగిందని భావిస్తూ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి భారీ సంఖ్యలో చలో హైదరాబాద్ విజయవంతం చేయలని, హైదరాబాదుకు దగ్గర్లో పటాన్చెరు నియోజకవర్గం ఉన్నందున భారీ సంఖ్యలో దళిత వర్గాలు, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన ప్రతి నాయకులు, కార్యకర్తలు, %వీ=ూా% సీనియర్ నాయకులు నియోజవర్గ బాధ్యులు మండల ఇన్చార్జులు ప్రతి ఒక్కరు పూర్తి సమయం కేటాయించి చలో హైదరాబాద్ విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ %వీ=ూా% జిల్లా అధికార ప్రతినిధి, వెలుమల ప్రమోద్ మాదిగ %వీ=ూా% జిల్లా ప్రధాన కార్యదర్శి, క్యాసారం నటరాజ్ మాదిగ %మీూా% జిల్లా అధికార ప్రతినిధి,కొంగేరి కృష్ణ మాదిగ %మీూా% జిల్లా ప్రధాన కార్యదర్శి, ముక్క గళ్ళ ఆంజనేయులు మాదిగ %వీజుఖీ% సీనియర్ నాయకులు, కందుకూరి ఏసయ్య మాదిగ %వీ=ూా% అమీన్పూర్ మండలం ఇంచార్జి, బందెల రవికుమార్ మాదిగ %వీ=ూా =జ% పూర్ టౌన్ కన్వీనర్, దర్బార్ రమేష్ మాదిగ కో కన్వీనర్, కర్రెనుల బాలేష్ మాదిగ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## రాయికల్ అంగడి బజార్లో బస్టాండ్, సెల్టార్ నిర్మించాలని పలువురు నాయకులు డిమండ్



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 24,( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణం రోజు కొన్ని వందల మంది ప్రయాణికుల రూపంలో 90 గ్రామాల ప్రజలు గమ్య స్తానాలకు చేరుకుంటున్నారు రాయికల్ అంగడి బజార్లో బస్ షెల్టర్ లేక ప్రజలు ఎండలు ఎండుతూ నిలబడుతూ వానలో తడుస్తూ దుకాణాల ముందర కూర్చుంటే దుకాణవాళ్ళు కూర్చుండనివ్వడాము లేదని ఇది ఎక్కడి అన్యాయం అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నాను
అంగడిబజార్ ఇదే బస్టాండ్ రాయికల్ నడిబొడ్డున ఉన్నాది పాత బస్టాండ్ లో ఇంతవరకు బస్ స్టాండ్ కాని బస్షెల్టర్ లేక అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దొరికినంత ఆక్రమించుకొని బిల్డింగ్ నిర్మించుకున్నారు వారిని ఎవరు అడిగే అధికారం లేకుండా ముందుగానే లంచాలు ఇచ్చి గ్రామ సర్పంచ్ గాని మున్సిపల్ కమీషనర్ తో కుమ్మక్కై ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నారు ఆ దుకాణాలు యజమానులపై ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు డ్రైవర్ లకు ఇతర వాహనాలకు బస్సులు తిరగరాకుండా ఆటోలు బస్టాండ్ నిండా అటో లు ఉంటాయి బస్సు డ్రైవర్లు బస్సు తిరుగడము లేదని ఆటో వాలలతో లొల్లి పెట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి ఏది ఏమైనా ప్రయాణికుల కొరకై చిన్న బస్టాండ్ నిర్మించాలని మూత్రశాలను కూడా మున్సిపాలిటీలో ఉన్నా కానీ శుభ్రత లేక అందులో ప్రయాణికులు పోవాడానికి సిద్ధంగా లేరు డబ్బులు తీసుకోనైనా అక్కడ మూత్రశాలను పరిశుభ్రంగా ఉంచి డబ్బులు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రయాణికులు మునిసిపాలిటీ వాల్లను కోరుతున్నారు ఏది ఏమైనా అంగడి బజార్లో మాత్రం బస్ షెల్టర్ నిర్మించాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారపత్రికా ప్రతినిధి బొద్దుల శివ కోరుతున్నారు ఆటో వాళలలను అక్కడికెళ్లి ముందుకు జరిపి బస్సు డ్రైవర్లకు ప్రయాణికులకు మేలు చేయాలని ఆయన కోరుతున్నారు

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు

### - మెట్ పల్లి డిఎస్పి రాములు




**కోరుట్ల, అక్టోబర్ 24 ( రిపబ్లిక్ న్యూస్ ) :** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డిఎస్పి చేతుల మీదుగా పండ్లను అందజేసినట్లు తెలిపారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాను ఎంత వెడల్పు చేయగలమనేది స్టడీ చేయాలి

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్








**అనంతపురం జెడ్పి, అక్టోబర్ 24,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం నగరంలోని జడ్పీ కాంపౌండ్ లో ఉన్న డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్లో శుక్రవారం నిర్వహించిన జిల్లా నీటిపారుదల సలహా బోర్డు సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు, సాగునీటి సలహా మండలి సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### జనవరి నెలాఖరు వరకు నీరు విడుదల చేయాలి

ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ నీటిని నిర్దేశిత సమయంలో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువని వెడల్పు చేశామని, ఇప్పటికే కుడివైపున కాలువ వెడల్పు చేయడం జరిగిందని, ఎడమవైపు కూడా వెడల్పు ఎంత చేయగలరు అనేది పరిశీలన చేయాలని హెచ్ఎన్ఎస్-ఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఇప్పుడున్న ప్రవాహం కంటే 4,500 నుంచి 5,000 క్యూసెక్కులకు నీరు చేరుకోగలిగేలా, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఎడమవైపు కూడా ఎంత వెడల్పు చేయగలమో చూడాలన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యతగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపట్టామని, ఎంత మేరకు కాలువను పెంచగలం అనేది స్టడీ చేయాలని సూచించారు. కాలువ వెడల్పు పనులను బాగా చేసిన హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ నుంచి జెఈ వరకు ప్రతి ఒక్క అధికారులను అభినందించారు.ఈ సంవత్సరం 51 టీఎంసీలకు పైన నీటిని వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి తీసుకొచ్చేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది తమ ప్రభుత్వ ఘనతన్నారు. పీఏబీఆర్ లో పూర్తిస్థాయి నీటి నిల్వ చేసుకునేందుకోసం సిడబ్ల్యూసిని డ్యాం సేఫ్టీ మీద అడుగుతున్నామని, దానిపైన రిపోర్టు ఇస్తే నీటి నిల్వపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఎక్కువ నీటిని ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. హెచ్.ఎల్.సి కింద నీటి విడుదలకు సంబంధించి జనవరి నెలాఖరు వరకు నీరు ఇచ్చేలా టీబీ డ్యాం అధికారులతో చర్చించి నీటి ఉపయోగానికి సంబంధించి అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. హెచ్.ఎల్.సి కింద ప్రతిపాదించిన తేదీలలో కాలువలకు నీటి విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

### పంట పొలాల్లోకి నీరు వెళ్తోంది

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ వజ్రకరూరు, పామిడి మండలాల్లో, హెచ్.ఎల్.సి కాలువ నుండి పంట పొలాల్లోకి నీరు వెళ్తున్నాయని, పంట నష్టం జరుగుతుందని, కొందరు రైతులు పంటలు వేసుకోలేక పోతున్నారని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆయకట్టు ప్రాంతంలో పర్యవేక్షణకు లస్కర్ల కొరత ఉందని, ఉన్న లస్కర్లకు వేతనాలు ప్రభుత్వం సమయానికి చెల్లించేలా చూడాలని కోరారు. రైతులకు మేలు చేకూర్చే నిర్ణయాలు తీసుకొని, వారికి అన్ని విధాల అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు.

### అన్ని ప్రాంతాలకు నీరంధించేందుకు కృషి చేయాలి

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ,రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను అధికారులు చాలా కష్టపడి చేశారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ నీటిని తీసుకుంటున్నాం. ఇదేవిధంగా హెచ్ఎన్ఎస్ఎస్ కింద అన్ని ప్రాంతాలకు నీరంధించేందుకు కృషి చేయాలి. కనేకల్లు చెరువు కింద పంటలు పూర్తయ్యే వరకు నిలిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

### నీటి సరఫరాకు ప్రణాళిక తయారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఈరోజు నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. హెచ్.ఎల్.సి ఎస్ఈ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈలతో చర్చించి నీటి సరఫరాకు సంబంధించిన ప్రణాళిక తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### చివరి ఆయకట్టు వరకు నీటిని ఇవ్వాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశం ఆలస్యంగా నిర్వహించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు, అందుకు ప్రభుత్వం బాధ్యతగా ఆదుకోవాలి. హెచ్.ఎల్.సి కింద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నీరందించాలి. జి.బి.సి. స్టార్ట్ పాయింట్ వద్ద (0 %శీ% 0) వద్ద గల నింబగల్లు క్రాస్ రేగులేటర్ శిథిలావస్థలో ఉంది. దానికి వెంటనే మరమ్మత్తులు చెయ్యాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద చాయాపురం వద్ద ఉన్నటువంటి ఎస్కేప్ ఛానల్ కు గేట్లను అమర్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలన్నారు. జి.బి.సి. చివరి ఆయకట్టు వరకు నీటిని ఇవ్వాలి. కాలువలపై లస్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చెయ్యడానికి చర్యలు చేపట్టాలి. పీఏబీఆర్ లో పూర్తిస్థాయిలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### నడిమివంకకు ప్రొటెక్షన్ వాల్ లేక కాలనీల్లోకి నీరు చేరింది

ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వర్షం వచ్చిందంటే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పలు కాలనీలు నీట మునుగుతున్నాయని ప్రస్తావించారు. అనంతపురం నగరంలో తాగునీటి కొరత తీర్చేందుకు 60 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసినట్టు చెప్పారు. దీనికి పూర్తి స్థాయిలో నీరు అందితే రుద్రంపేట, నారాయణపురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయతీలకు తాగునీటి సమస్య తీరుతుందన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 60ఎం.ఎల్.డి నీరు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నడిమివంకకు ప్రొటెక్షన్ వాల్ లేకపోవడం వలన వర్షాలు వచ్చిన సమయంలో కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి కూడా 5 కాలనీల్లోకి నీరు చేరిందన్నారు. ప్రొటెక్షన్ వాల్ కు సంబంధించి ప్రతిపాదనలు పంపామని.. జల వనరుల శాఖ కూడా ఆమోదం తెలిపిందన్నారు. అయితే ఆర్థికశాఖ వద్ద క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు. నిధుల సమస్య ఉందన్న మంత్రి పయ్యావుల కేశవ్ త్వరలోనే దీనికి ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు.

### పంటల సాగు చేసుకుని లబ్ధి

ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ యాడికి కాలువ కింద మిగిలిన పనులు సత్వరమే పూర్తి చేసేందుకు 25 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. దీని ద్వారా రైతులు అదనంగా పంటల సాగు చేసుకుని లబ్ధి పొందేందుకు వీలవుతుందన్నారు. హెచ్.ఎల్.సి కింద త్వరగా, ఎక్కువగా నీరంధించారని కృతజ్ఞతలు తెలిపారు.

### డ్యాం గేట్ల మరమ్మతులకు రూ.5 కోట్లు నిధులు

ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఎంపిఆర్ డ్యాం గేట్ల మరమ్మతులకు ఐదు కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. గండికోట నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుట్లూరు, తదితర చెరువులకు నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు మాట్లాడుతూ హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ కింద నీరు బాగా వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో హెచ్.ఎల్.సి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజు, ఎస్ఈ సుధాకర్ రావు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సందర్శించారు








**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**

ఎల్లారెడ్డి నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (%ూజ%)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో, అధ్యాపకులతో మాట్లాడి, అందిస్తున్న విద్యా ప్రమాణాలు మరియు శిక్షణా సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, మునుపటి %×ు×% కళాశాలను ఆధునిక సాంకేతికతతో కూడిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చి, రూ.70 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యే గారికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డిలో %ూజ% స్థాపనకు సహకరించిన టాటా గ్రూప్ మరియు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించే అవకాశం లభిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక కోర్సులు ప్రారంభించి, ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే తెలిపారు.

# ఓం ప్రకాష పాండిచ్చేరి యూనివర్సిటీ డాక్టరేట్

**: న్యాయవాది అభినందన ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రిపబ్లిక్ పార్టీ అలిగే జీవన్**

**సంగారెడ్డి జిల్లా స్టాపర్,**
**అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ నాగల్గిద్ద మండలానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, రక్తదాత ఓం ప్రకాష్ కు పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ రావడం గర్వకారణమని న్యాయవాది అలిగే జీవన్ అభినందించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓం ప్రకాష్ అనేకమందికి రక్తదానం చేసి ప్రాణాలు రక్షించారని, పేద ప్రజలకు కులమత భేదాలు లేకుండా సహాయం అందిస్తూ సేవా పథంలో కొనసాగుతున్నారని తెలిపారు. ఇలాంటి సామాజిక సేవకులకు ప్రభుత్వం అండగా నిలిచి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు సరికూరి లక్ష్మణ్, రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా కన్వీనర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# భైరవాణితిప్ప ప్రాజెక్టును కృష్ణా జలాలతో నింపుతాం

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

### గంగ పూజ, జలహారతి ఇచ్చిన విప్ కాలువ, ఎమ్మెల్యే అమిలినేని, రైతులు , టిడిపి నాయకులు




**అనంతపురం కళ్యాణదుర్గం, అక్టోబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):**

వారం రోజులుగా ఎగువ ప్రాంతం కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు వాణివిలాస్ సాగర్ నుంచి నీటిని విడుదల చేయగా బీటీపీకి చేరడంతో నేడు విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం, రాయదుర్గం టీడీపీ నాయకులు, రైతులతో కలసి గంగ పూజ, జలహారతి చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాలువ శ్రీనివాసులు చొరవతో బీటీపీ ప్రాజెక్ట్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చ జెండా ఊపారన్నారు.. బీటీపీ ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వం ఐదేళ్లు పక్కన పెట్టిందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలువ శ్రీనివాసులు తాను పలుమార్లు ముఖ్యమంత్రి గారిని కలసి ఒప్పించి తిరిగి పనులు ప్రారంభించామన్నారు.. ఎక్కడా కూడా పనులు ఆపకుండా బీటీపీ కాలువ పనులు పూర్తి చేసి బీటీపీతో పాటు చెరువులకు కృష్ణా జలాలు తీసుకువస్తామన్నారు. మేము ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తరువాత బీటీపీ రెండవ సారి నిండటం గంగ పూజ, జలహారతి ఇవ్వడం శుభపరిణామమని తెలిపారు. ఇలాగే ప్రతి ఏడాది నిండితె కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల ఆయకట్టు రైతులకు నీరు ఇస్తే బంగారు పంటలు పండిస్తారన్నారు. ఆయకట్టు రైతులు అందరూ అన్నదమ్ముల మాదిరిగా నీటిని వినియోగించుకుని పంటలు పండించుకోవాలన్నారు. అనంతరం విప్ కాలువ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాణివిలాస్ ప్రాజెక్ట్ నుంచి 3000 క్యూసెక్కులు దిగివకు విడుదల చేస్తుంటే మనకు వచ్చేటప్పటికి 600 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నాయని మధ్యలో కర్ణాటక ప్రాంతంలోని చెరువులకు నీరు నింపుకునుటున్నారన్నారు. ఇలాగే ఇన్ ఫ్లో మరో 6 రోజుల పాటు కొనసాగితే 2 టీఎమ్ సీ ల నీళ్లతో డ్యామ్ పూర్తిస్థాయిలో నిండుతాయన్నారు. అనంతరం బీటీపీ గెస్ట్ హౌస్ వద్ద ఉన్న అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అక్కడ మొక్కలు నాటారు.




# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కఠిన చర్యలు



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజిలెన్స్ బలోపేతం చేసి, ఆధారాలు సేకరించాలని అధికారులను శుక్రవారం ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ పాల్గొన్నారు. అక్రమ రవాణాను అరికట్టడంపై దృష్టి సారించాలని సూచించారు.

# సంగారెడ్డిజిల్లా లో పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

## -విద్యాధికారి వెంకటేశ్వర్లు




**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యాధికారి మాట్లాడుతూ పదోతరగతి పరీక్షా ఫీజులు వెంటనే చెల్లించాలని 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అక్టోబర్ 30 నుంచి నవంబర్ 13వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ ఫీజును పాఠశాలల్లోనే చెల్లించాలని, 18వ తేదీలోపు సంబంధిత వివరాలను డీఈవో కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు.